https://epaper.dksaardyamlochaatimpu.com




E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

# డీకే సారథ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 17 సంచిక : 277 | ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ | ఆదివారం, ఆగస్టు,2, 2026 | పేజీలు : 8 వెల : రూ.1/-

## మధ్యవర్తిత్వం భారత నాగరికతలోనే ఉంది: సీజేఐ

- వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం భారత సంస్కృతిలో భాగమన్న సీజేఐ సూర్యకాంత్ - జైపూర్‌లో జరిగిన కామన్వెల్త్ మధ్యవర్తిత్వ సదస్సులో కీలక ప్రసంగం - వేదాలు, రామాయణ, మహాభారతాల్లోనే మధ్యవర్తిత్వ సూత్రాలున్నాయని వెల్లడి



**న్యూఢిల్లీ,ఆగస్టు,1:**
వివాదాలను పరస్పర అంగీకారంతో, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవడం భారతీయ నాగరికతలో అంతర్భాగమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. జైపూర్‌లో నిర్వహిస్తున్న కామన్వెల్త్ మధ్యవర్తిత్వ సదస్సు రెండో రోజైన శనివారం ఆయన ప్రసంగించారు. 2023లో మధ్యవర్తిత్వ చట్టం అమల్లోకి రాకముందు నుంచే మన సంస్కృతిలో ఈ విధానం ప్రాచుర్యంలో ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో శాసన, న్యాయవ్యవస్థలు ఈ పద్ధతిని మరింత బలోపేతం చేశాయని తెలిపారు.
ఈ సందర్భంగా ఒక నారింజ పండు కోసం వివాదానికి దిగిన ఇద్దరు సోదరీమణుల కథనుఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. ఒకరికి పండు గుజ్జు,మరొకరికి తొక్క అవసరమైనప్పటికీ, ఆవిషయం స్పష్టంగా మాట్లాడుకోకపోవ డంతోవారు పండును చెరిసగం పంచుకున్నారని, ముందే తమ అవసరాల గురించి చర్చించుకుని ఉంటే ఇద్దరికీ పూర్తిస్థా యిలో ప్రయోజనం చేకూరేదని వివరించారు. మన ప్రాచీన గ్రంథాలైన వేదాలు,రామాయణం,మహాభారతాల్లోనూ మధ్యవర్తిత్వానికి సంబంధించిన అనేకఅంశాలు ఉన్నాయని ఆయన గుర్తుచేశారు.
కౌటిల్యుడిఅర్థశాస్త్రంలో పేర్కొన్న సామ, దాన,భేద,దండోపాయం అనే నాలుగు పాలనా పద్ధతుల్లో మొదటిదైన 'సామ'నుంచే ఆధునిక మధ్యవర్తిత్వం ఉద్భవించిందని విశ్లేషించారు. భారతీయ సంప్రదాయం లోవివాద పరిష్కారానికి తొలుత కుటుంబం(కుల),తర్వాత వర్గం(శ్రేణి), ఆపైసభ (పుగ) వద్దకు వెళ్లేవారని, ఇవన్నీ విఫలమైనప్పుడే రాజును ఆశ్రయించేవారని తెలిపారు.అంటే ఏసమస్యకైనా మొదటి అడుగుఎప్పుడూ సంప్రదింపులేనని ఆయనవివరించారు. ఇరుపక్షాల మధ్యస్నేహపూర్వక పరిష్కారం కుదర్చడమే తనన్యాయవాద వృత్తిలో అత్యంత సంతృప్తినిచ్చిన అనుభవమని మహాత్మా గాంధీ చెప్పిన మాటలను ఈసందర్భంగా ప్రస్తావించారు. మధ్యవర్తిత్వం అనేది చట్టబద్ధం కావడానికి ముందే భారతీయుల రక్తంలో ప్రవహిస్తోందని, అది మన సంస్కృతిలో విడదీయరాని భాగమని జస్టిస్ సూర్యకాంత్ తన ప్రసంగంలో వివరించారు.

## పేదల భూములు కాజేసిన వారిని వదిలిపెట్టం

- ధరణి అక్రమాలపై ఉక్కుపాదం
- అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ
- నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదు
- భూముల ధరల సవరణతో ఆదాయం 20శాతం వరకు పెరుగుదల
- త్వరలో అసైన్డ్ భూములపై సమగ్ర విధాన నిర్ణయం
- కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,ఆగస్ట్1:**
ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు. ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూఅక్రమాలు,అక్రమ మ్యుటేషన్లు,ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా పరిశీలిస్తున్నామని, నిజాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు నిషేధిత జాబితాలో ఎంత భూమి ఉంది? ఆభూములను ఎవరు, ఎప్పుడు, ఏ కారణాలతో చేర్చారు? తర్వాత ఎందుకు తొలగించారు? అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా అదే స్థాయిలో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు.కొత్తగా ఒక్కసెంటు భూమి కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు. ధరణి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణి నుంచి భూభారతి వరకు లావాదేవీలపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. పేదలభూములను కాజేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదన్నారు. మరోవైపు భూముల ధరల సవరణతో రిజిస్ట్రేషన్ల ఆదాయం 20శాతం వరకు పెరిగిందని పొంగులేటి తెలిపారు. సచివాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.

### రాజకీయ నాయకులను హనీట్రాప్ చేసే ప్లాన్..

## ఝార్ఖండ్ మహిళ అరెస్ట్




జైషే మహమ్మద్ సంస్థకు చెందిన అంతర్జాతీయ కుట్రను ఛేదించిన బెంగాల్ టాస్క్ ఫోర్స్ ఝార్ఖండ్‌కు చెందిన అర్పితా సర్కార్ అనే మహిళతో పాటు ఆమె భాగస్వామి అరెస్ట్

**ఝార్ఖండ్,ఆగస్టు,1:**
జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందిన ఒక భారీ అంతర్జాతీయ కుట్రను పశ్చిమ బెంగాల్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. బెంగాల్, ఝార్ఖండ్ ప్రాంతాల్లో ప్రముఖ రాజకీయ నాయకులను, ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నేతలను హనీట్రాప్ చేసి ముగ్గులోకి దించేందుకు ప్రణాళికలు రచిస్తున్న సంచలననెట్‌వర్క్ గుట్టురట్టు చేశారు. ఈ వ్యవహారంలో ఝార్ఖండ్‌కు చెందిన అర్పితా సర్కార్ అనే మహిళతో పాటు ఆమె భాగస్వామి హమీమ్ మొండల్‌ను పూర్బాబర్ధ మాన్‌జిల్లాలోని వారిఅద్దె ఇల్లు నుంచి ఎస్టీఎఫ్ దళాలు శుక్రవారం అరెస్ట్ చేశాయి. ప్రముఖ రాజకీయ నాయకులను హనీట్రాప్ చేయడం ద్వారా రహస్య సమాచారాన్ని సేకరించడంతో పాటు, వారిని బ్లాక్‌మెయి ల్ చేసేందుకు ఈముఠా రంగంలోకి దిగినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. నిందితులవద్ద నుంచి స్వాధీనం చేసుకున్న డిజిటల్ డివైజ్‌ల ఆధారంగా.. వారు పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి బర్ధమాన్ పర్యటనకు సంబంధించిన కీలక సమాచారాన్ని, కదలికలను నిరంతరం సేకరిస్తున్నట్లు గుర్తించారు. నిందితులు గత ఏడాది కాలంగా పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న గ్యాంగ్‌స్టర్ షెహజాద్ భట్టీ,అజ్మల్ గుజ్జర్ నడుపుతున్న జైషే మహమ్మద్ మాడ్యూల్‌తో సోషల్ మీడియా ద్వారానిరంతరం టచ్‌లోఉన్నట్లు ఎస్టీఎఫ్ అధికారులు తెలిపారు. డ్రగ్స్ స్మగ్లింగ్, ఆయుధాల విక్రయాల ద్వారా వచ్చే డబ్బును పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతుతోభారతదేశంలో ఉగ్రవాద చర్యలకు ఉపయోగిస్తున్నట్లు భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. ఈ కేసును అత్యంత సున్నితమైన జాతీయ భద్రతా అంశంగా బెంగాల్ ఎస్టీఎఫ్ పరిగణిస్తోంది.

### ప్రాణదాతగా మారిన

## హైదరాబాద్ మెట్రో..



**25 నిమిషాల్లో అవయవాల తరలింపు**

- హైదరాబాద్ మెట్రోలో అవయవాల తరలింపునకు గ్రీన్ ఛానెల్
- గచ్చిబౌలి నుంచి సికింద్రాబాద్‌కు గుండె, ఊపిరితిత్తుల రవాణా
- 14 కిలోమీటర్ల దూరాన్ని 25 నిమిషాల్లోనే పూర్తి చేసిన వైనం

**హైదరాబాద్,ఆగస్ట్1:**
హైదరాబాద్ మెట్రో రైలు కేవలం నగరవాసులను గమ్యస్థానాలకు చేర్చే రవాణా వ్యవస్థగానే కాకుండా, అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడే సంజీవనిలా మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకుంది. తీవ్రమైన ట్రాఫిక్ చిక్కులను అధిగమించి, అవయవ మార్పిడి చికిత్స కోసం దాత నుంచి సేకరించిన గుండె, ఊపిరితిత్తులను సురక్షితంగా,వేగంగా ఆసుపత్రికి తరలించేందుకు ప్రత్యేక 'గ్రీన్ కారిడార్'గా మారింది. గచ్చిబౌలిలోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దాత నుంచి సేకరించిన గుండె,ఊపిరితిత్తులను సికింద్రాబాద్ పరిధిలోని కిమ్స్ ఆసుపత్రికి అత్యవసరంగా తరలించాల్సి వచ్చింది. రోడ్డు మార్గంలో వెళ్తే ట్రాఫిక్ సమస్యల వల్ల సమయం వృథా అయ్యే ప్రమాదం ఉండటంతో వైద్యులు మెట్రో అధికారులను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన హైదరాబాద్ మెట్రోఅధికారులు రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుంచి రసూల్‌పురా వరకు ప్రత్యేకంగా మెట్రో ట్రాన్సిట్‌ను ఏర్పాటు చేశారు.
మార్గమధ్యలో ఉన్న 13స్టేషన్లను దాటుకుంటూ, కేవలం 25 నిమిషాల్లోనే 14 కిలోమీటర్ల దూరాన్ని అత్యంత వేగంగా పూర్తి చేసి అవయవాలను సురక్షితంగాచేర్చారు. అవయవ మార్పిడి చికిత్సల్లో ప్రతినిమిషం ఎంతో విలువైనది. ఈ విషయాన్ని గుర్తించిన వైద్య బృందాలు,మెట్రో సిబ్బంది పరస్పరం పూర్తి సమన్వయంతో వ్యవహరించి ఈ మిషన్‌ను విజయవంతం చేశారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, అదే సమయంలో అత్యవసర అవయవాల రవాణాకు ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.
సరైన సమయానికి డోనర్ అవయవాలు కిమ్స్ ఆసుపత్రికి చేరడంతో బాధితుడికి అవయవ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించేందుకు మార్గం సుగమమైంది. అత్యవసర వైద్య సేవలకు నిరంతరం అండగా నిలుస్తున్న హైదరాబాద్ మెట్రో సేవలకు నగరవాసుల నుంచి, వైద్య వర్గాల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.
నిమిషాల విలువను గుర్తించి,కచ్చితమైన ప్రణాళికతో సమయానికి అవయవాలను చేర్చి ఒక ప్రాణాన్ని నిలబెట్టడంలో మెట్రో పోషించిన పాత్ర ప్రశం సనీయం. వేగవంతమైన ప్రయాణానికే కాదు, మానవతా దృక్పథంతో ప్రాణాలు కాపాడటంలోనూ తాను ఎప్పుడూ ముందే ఉంటానని హైదరాబాద్ మెట్రో మరోసారి నిరూపించింది.

## నాపై కోపంతోనే సొరంగం ఆపారు



**కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్ తనపై కోపంతోనే కేసీఆర్ ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని ఆపారని మంత్రి ఆరోపణ**

**నల్గొండ,ఆగస్టు,1:**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రాష్ట్రరోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తనపై ఉన్న రాజకీయ కక్షతోనే శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనులను గతంలో కేసీఆర్ ఉద్దేశపూర్వకంగా విస్మరించారని ఆయన ఆరోపించారు. శనివారంనల్గొండ జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించిన మంత్రి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ, "2007లోనే అమెరికా నుంచి యంత్రాలు తెప్పించి సొరంగం పనులు ప్రారంభిస్తే, కేవలం నాకు పేరు వస్తుందనే దురుద్దేశంతో కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక వాటిని నిలిపివేశారు. అప్పట్లో ఆ పనులను కొనసాగించి ఉంటే రూ. 1,000 కోట్లతో రెండేళ్లలోనే పూర్తయ్యేవి. నేను ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేసీఆర్ కనికరించలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. సొరంగం పనులు పూర్తయి ఉంటే, ప్రస్తుత కరవు పరిస్థితుల్లోనూ నల్గొండ ప్రాంతంలోని 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన పేర్కొన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, తాము అమెరికాకు వెళ్లి కాంట్రాక్టర్‌కు రూ.300 కోట్లు చెల్లించి పనులను పునరుద్ధరించామని తెలిపారు. వచ్చే రెండేళ్లలో సొరంగం పనులు పూర్తి చేసి, రెండు పంటలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. 2028 జూలై నాటికి ఈ సొరంగాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయనందుకు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. వారి వైఫల్యం వల్లే ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడ్డారని, అందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల నాటికి తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

## తిరుమలలో ఓ మోస్తరు రద్దీ...

### శ్రీవారి దర్శనానికి 15 గంటల సమయం



31 కంపార్ట్‌మెంట్లలో స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు
శుక్రవారం రూ. 4.46 కోట్లుగా నమోదైన శ్రీవారి హుండీ ఆదాయం
నిన్న స్వామి వారిని దర్శించుకున్న 71,393 మంది భక్తులు

భక్తుల కానుకల ద్వారా శ్రీవారి హుండీకి రూ. 4.46 కోట్ల ఆదాయం
నిన్న ఒక్కరోజే 4.33 లక్షల లడ్డూల విక్రయం...

**తిరుమల,ఆగస్టు,1:**
తిరుమల పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ ఓమోస్తరుగా కొనసాగుతోంది. టోకెన్లు లేని భక్తులు శ్రీవారి సర్వదర్శనం కోసం సుమారు 15 గంటల పాటు వేచి ఉండాల్సి వస్తోంది. ప్రస్తుతం 31 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం నిరీక్షిస్తున్నారు. వారాంతం కావడంతో భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. నిన్న శుక్రవారం (జూలై 31) ఒక్కరోజే 71,393 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 27,846 మంది స్వామివారికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తుల కానుకల ద్వారా శ్రీవారి హుండీకి రూ. 4.46 కోట్ల ఆదాయం లభించినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. అలాగే, నిన్న ఒక్కరోజే 4.33 లక్షల లడ్డూలను విక్రయించారు. 2.58 లక్షల మంది భక్తులుఅన్నప్రసాదం స్వీకరించారు. తిరుమలలోని వివిధ వైద్య కేంద్రాల ద్వారా 3,285 మందికి వైద్య సేవలు అందించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అధికారులు దర్శనం, వసతి విషయంలో తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

## వీబీజీ రాంజీ(ఉపాధి హామీ)

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలి

### -డిఆర్డిఏ కార్యాలయం ఎదుట పెన్ డౌన్ చేపట్టిన వీబీజీ రాంజీ ఉద్యోగులు...

నారాయణపేట,(డీకే చాటింపు): గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో వీబీజీ రాంజీ (ఉపాధి హామీ)పథకం ఉద్యోగులు శనివారం నారాయణపేట జిల్లా డిఆర్డిఏ కార్యాలయం ఎదుట పెన్‌డౌన్ నిర్వహించి శాంతియుత నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి,పే స్కేల్‌ను ప్రకటించాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఈ ఉద్యమంలో భాగంగా నారాయణపేట జిల్లా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారు."పే స్కేల్ మా హక్కు-వెంటనే ప్రకటించాలి!" అనే నినాదాలతో ఉద్యోగులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. వీబీజీ రాంజీ(ఉపాధి హామీ) పథకంలో పనిచేసే కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమబాట పట్టారు. పేస్కేల్ అమలు,సర్వీసు క్రమబద్ధీకరణ,పెండింగ్లో ఉన్న వేతనాల చెల్లింపు,ఇతరతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్ ఉద్యోగులు పెన్ డౌన్ సమ్మె చేపట్టారు. పేస్కేల్ విషయంపై గతంలో సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి సీతక్క దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన సమయంలో పే స్కేల్ అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు ఉత్తర్వులు జారీ కాలేదని ఆ పథకం కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేశాఖ పరిధిలోని సెర్ప్ (ఐకేపీ)ఉద్యోగులు పేస్కేల్ అమలు చేసిన ప్రభుత్వం, ఉపాధి హామి ఉద్యోగులను మాత్రం విస్మరించడం అన్యాయమని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమితులైన కాంట్రాక్టు ఉద్యోగులు గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయకరమని వారు అన్నారు.ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ వీబీజీ రాంజీ పథకం కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పే స్కేల్‌ను తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జిల్లా డిఆర్డిఏ కార్యాలయం ఎదుట పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు.

# తపస్ మహా ధర్నాకు భారీగా తరలిన శ్రేణులు

### -మనం కదిలితేనే ప్రభుత్వం కదులుతుంది... -అందుకే మహాధర్నా కార్యక్రమం...

### -రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి షేర్ కృష్ణారెడ్డి...









నారాయణపేట,(డీకే చాటింపు): గత అనేక ఏళ్లుగా పెండింగులో ఉన్న ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శనివారం హైదరాబాదులో జరిగిన మహాధర్నా కార్యక్రమానికి నారాయణపేట జిల్లా నుంచి ఉపాధ్యాయ శ్రేణులు ప్రత్యేక వాహనాల్లో భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి షేర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమస్యలపై స్పందించకుండా మనం ఊరుకుంటే ప్రభుత్వం స్పందించే పరిస్థితిలో లేదని ఉపాధ్యాయులందరూ స్పందించి ఉద్యమ బాట పడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.అందులో భాగంగానే ఈ మహా ధర్నా కార్యక్రమాన్ని తపస్ సంఘం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, రాష్ట్ర అకాడమిక్ కన్వీనర్ గుంపు బాల్రాజ్,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహా, రవీందర్,జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్,13 మండలాల అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్,అమ్రేష్,కృష్ణ, నర్సింహులు,సురేష్ బాబు, సురేష్ కుమార్,వెంకట్ రాములు,రవీందర్ నాయక్, నగేష్,వసంత్ కుమార్, రాఘవేంద్ర,బాబురెడ్డి,రమేష్ తదితరులు ధర్నా కార్యక్రమం విజయానికి ఎంతో దోహదపడ్డారు.ఈ మహాధర్నా కార్యక్రమానికి జిల్లా నుంచి 263మంది ఉపాధ్యాయులు తరలి వెళ్లారు.

# ఉపాధ్యాయుల సంక్షేమమే పిఆర్టీయు లక్ష్యం

## ఈనెల 31లోగా పిఆర్సీ, డిఏలు ప్రకటించకపోతే ఉద్యమ బాట

### -పిఆర్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకట్ రెడ్డి... -మాగనూరు మండల యుటిఎఫ్ అధ్యక్షులు రాఘవేంద్ర చారి పిఆర్టీయులో చేరిక... -సభ్యత్వాన్ని అందజేసిన పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి... -మాగనూరు మండలంలో జోరుగా పిఆర్టీయు సభ్యత్వ నమోదు...



నారాయణపేట,(డీకే చాటింపు): ప్రోగ్రెసివ్ రికగ్నైజేడు టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పిఆర్టీయు టిఎస్)2026- 2027సభ్యత్వ నమోదు నారాయణపేట జిల్లా మాగనూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాడ్వాట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాగనూర్, ఎంపీయుపిఎస్ కొత్తపల్లి,ఎంపీపీ ఎస్ వాడ్వాట్,మాగనూర్ తదితర పాఠశా లల్లో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్టీయు నిరంతరం ఉపాధ్యాయుల సంక్షేమం,శ్రేయస్సు కోసం పని చేస్తుందన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతులు బదిలీలు రెండు ఏళ్ల చేయడం జరిగిందని అందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఇన్ సర్వీస్ టీచర్ల కోసం ప్రత్యేకంగా టెట్ నిర్వహించడం జరుగుతుందని,టెట్ ఫలితాలు అనంతరం పదోన్నతులు బదిలీలు చేపట్టాలని కోరారు.హెల్త్ కార్డులు త్వరగా పకడ్బందీగా అమలయ్యేలా చూడటం జరుగుతుందని ఎవరు ఎలాంటి ఆందోళనలకు గురికావద్దని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 31లోగా పిఆర్సీ,డిఏలు ప్రకటించకపోతే సిపిఎస్ మీద నిర్ణయం తీసుకోకపోతే పెద్ద మొత్తంలో ఉద్యమ బాటకు సిద్ధపడి ఇప్పటికే రాష్ట్ర సంఘం ధర్నా నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు పనిచేసే సంఘాలను గుర్తించాలని సూచించారు.వీరి మాటలకు ఆకర్షణ చెంది యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాఘవేంద్ర చారి పిఅర్టీయు సంఘంలో చేరడం జరిగింది. రాఘవేంద్ర చారికి జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా సభ్యత్వం అందజేసి సంఘంలోకి ఆహ్వానం పలుకుతూ పిఆర్టీయు కుటుంబంలో అందరం కలిసి మెలిసి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం..అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పని చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం. నరసింహారెడ్డి,కోట్ల శ్రీనివాసులు, మండల శాఖ అధ్యక్షులు బలరాం,ప్రధాన కార్యదర్శి ఈ.తిమ్మన్న,గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు సంధ్య,జిల్లా ఉపాధ్యక్షురాలు హిందువు రాణి,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రశాంత్ కుమార్, సీనియర్ సభ్యులు పురుషోత్తం,ప్రాణే చారి, శ్రీనివాసులు,రాజిరెడ్డి,శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ఆటో ఒక సందేశం... హిందూత్వ చైతన్యమే లక్ష్యం - శ్రీరాములు అందెల

### భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మం పట్ల ప్రజల్లో చైతన్యం రావాలి






మహేశ్వరం, ఆగష్టు 1 (డీకే చాటింపు) భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మం పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ సర్కిల్ లో గల మీర్ పేట్ డివిజన్ బిజెపి క్వార్టర్స్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామి వారికి రంగారెడ్డి జిల్లా బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా గాజుల మధు గారు రూపొందించిన ఈ భూమిపై పుట్టిన ప్రతి ఒక్కరు హిందువులే...మతం మారడం అనేది తండ్రిని మార్చుకోవడంతో సమానం అనే వ్యాఖ్యలతో కూడిన పోస్టర్లను శ్రీరాములు ఆవిష్కరించారు. అనంతరం ఆటో యూనియన్ అధ్యక్షులు వి.శ్రీకాంత్ నేతృత్వంలో సుమారు 100కు పైగా ఆటోలకు పోస్టర్లను అతికించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ, భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మం పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమాజంలో జాతీయ భావన, సాంస్కృతిక విలువలు, హిందూత్వ చైతన్యం మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. "ప్రతి ఆటో ఒక సందేశం... హిందూత్వ చైతన్యమే లక్ష్యం..!" అనే సందేశాన్ని ప్రతి వీధికి తీసుకెళ్లే లక్ష్యంతో ఆటోలకు ఈ పోస్టర్లను అతికిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి గారు, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి గారు, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ బిజెపి అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ పదాధికారులు బీజేవైఎం నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య ను విమర్శించే హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదు:బిఆర్ఎస్ నాయకులు




బెల్లంపల్లి (డీకే చాటింపు ) మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులు కు లేదని బీ ఆర్ ఎస్ నాయకులు అన్నారు. శనివారం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ,మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ బత్తుల సుదర్శన్,కౌన్సిలర్లు తాండ్ర స్రవంతి నాయకులు, తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్లంపల్లి మున్సిపాలిటీలో నూతనంగా జరిగిన అభివృద్ధి శూన్యమని, గత ప్రభుత్వం హయాంలో మంజూరైన నిధులనే మాడిఫై చేసి వాటితోనే అరకొర పనులను చేస్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు గడ్డం వినోద్ రాసి ఇచ్చిన బాండ్ ఎలాగైతే బౌన్స్ అయ్యిందో, అలాగే బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కూడా కేవలంపేపర్లకేపరిమితమయ్యిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా జరిగిన అభివృద్ధిపైన బహిరంగ చర్చకు పార్టీ తరుపున తాము ఎల్లప్పుడూ సిద్ధమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ కి, నాయకులు సవాల్ విసిరారు.బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని తెలిపారు. కౌన్సిలర్లు గోగర్ల స్వప్న, బెడ్డల సౌజన్య బత్తుల అనిత, రజిత, తిరు మల వాసు,కాంపెల్లి రాజం, పట్టణ యువజన అధ్యక్షులు సబ్బని అరుణ్, నాయకులు,సుందర్ రావు, ఈట రాకేష్, ప్రవీణ్,గోగర్ల సత్యనారాయణ, రామకృష్ణ, చంద్రశేఖర్, కేంశెట్టి శ్రీనివాస్ మల్లయ్య,సంపత్,భీమ శంకర్, మణి, ఆకుల సాయి, రవితేజ, అనిల్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ డెలివరిలో జాప్యానికి తావులేకుండా లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి


### ..ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్.రవి




కొప్పుల రాజేందర్ (డీకే. చాటింపు) హనుమకొండ. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కు అప్పగించడంలో ఎలాంటి జాప్యం ఉండరాదని హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్.రవి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సీఎంఆర్ డెలివరీ మానిటరింగ్ అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 2025--26 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీల పురోగతిని సమీక్షించారు.ఇన్‌చార్జి హనుమకొండ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేటాయించిన రైస్ మిల్లులను మానిటరింగ్ అధికారులు క్రమం తప్పకుండా సందర్శించి, మిల్లులు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆదేశించారు.మిల్లులు రోజుకు ఎన్ని గంటలు పనిచేస్తున్నాయి,ఎంత పరిమాణంలో ధాన్యం మిల్లింగ్ చేస్తున్నాయి, ఇప్పటివరకు ఎంత మేర సీఎంఆర్ సిద్ధం చేసి ఎఫ్‌సీఐకి అందజేశాయనే వివరాలను ప్రతిరోజూ తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని మానిటరింగ్ అధికారులు, సివిల్ సప్లైస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను ఆదేశించారు.సీఎంఆర్ బకాయిలు అధికంగా ఉన్న రైస్ మిల్లర్లు ఎలాంటి జాప్యం లేకుండా పెండింగ్ డెలివరీలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే రబీ సీజన్‌కు సంబంధించి ఇప్పటివరకు ఒక్క ఏసీకే కూడా సమర్పించని రైస్ మిల్లర్లు వెంటనే మిల్లింగ్ కార్యకలాపాలు ప్రారంభించి, సీఎంఆర్ డెలివరీలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా యాక్షన్ ప్యాడీకి సంబంధించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలను ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రభుత్వ ఖాతాలో జమ చేయాలని సూచించారు. డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ (ఆర్ఆర్) చట్టం ప్రకారం చర్యలు చేపట్టి, ప్రభుత్వానికి రావాల్సిన బకాయిల వసూళ్ల కోసం వారి ఆస్తులను జప్తు చేసే ప్రక్రియను సంబంధిత తహసీల్దార్లు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.ప్రభుత్వానికి సంబంధించిన సీఎంఆర్ డెలివరీల్లో ఎలాంటి జాప్యానికి తావులేకుండా నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తిచేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మహేందర్, ఎఫ్‌సీఐ ప్రొక్యూర్‌మెంట్ మేనేజర్ ప్రసన్న కుమార్, సివిల్ సప్లైస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, సీఎంఆర్ డెలివరీ మానిటరింగ్ అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ బెల్లంపల్లిలో

# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు...




బెల్లంపల్లి(డీకే చాటింపు ) ప్రభుత్వ పాలిటెక్నిక్, బెల్లంపల్లిలోని మైనింగ్ ఇంజినీరింగ్ మరియు ఆటోమేషన్ అండ్ రోబోటిక్స్ శాఖల ఆధ్వర్యంలో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి కొలరీస్ కంపెనీ లిమిటెడ్ , మందమర్రి డిప్యూటీ జనరల్ మేనేజర్ వేముల మురళి ముఖ్య అతిథిగా,మందమర్రి పర్చేజ్ ఆఫీసర్ జి. బాపు పాల్గొన్నారువారు మాట్లాడుతూ తమ విద్యార్థి దశ అనుభవాలను పంచుకుంటూ, అప్పటి పరిస్థితులను నేటి ఆధునిక సదుపాయాలు, ప్రయోగశాలలు, అధ్యాపకుల సహకారంతో పోల్చి విద్యార్థులకు ప్రేరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అతిథులను శాఖాధిపతులు, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ (ఎఫ్ఏసీ) డా. ఎం. దేవేందర్, అధ్యాపకులు, సిబ్బంది, పాల్గొన్నారు.



డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
ఆదివారం, ఆగస్టు,2, 2026

# సార్వజనీన ఆరోగ్య సంరక్షణ

మెరుగైన భవిష్యత్తు ఉంటుందన్న ఆకాంక్షలు, మన చుట్టూ ఉన్న ప్రపంచంలో మెరుగైన జీవితాలు సాధ్యపడతాయన్న ఆశలు కలుగు తాయి. ప్రపంచ పర్యావరణంలో ప్రతికూల మార్పులు, సాయుధ ఘర్షణలు,వాణిజ్య యుద్ధాలు, పొంచిఉన్న అంటువ్యాధులు, తీవ్రత రమవుతున్న ఆర్థిక అసమానతలు, సంకుచిత దేశభక్తి మాటున చెలరేగుతున్న విద్వేషపు జాతి హననాలు, వర్ణ వివక్ష వంటి అనేక సమస్యలు, సంక్షోభాల నడుమ కూడా మన చుట్టూ ఉన్న ప్రపంచం శాంతి,సౌభాగ్యాలతో విలసిల్లుతుందన్న ఆశాభావం జనాల్లో నెలకొని ఉన్నది.ఆయురారోగ్యాలతో వర్థిల్లమని మనం దీవిస్తుంటాం. అయితే మన ఆరోగ్య రంగం పరిస్థితి ఎలా ఉంది? ప్రభుత్వ వైద్య సేవలు ఏమేరకు ఆశాజనకంగా ఉన్నాయి. అన్న ప్రశ్న అదే రంగంలో పనిచేస్తున్న నాకు ఎదురవుతుంది. కెనడా లోని అల్‌బెర్టా రాష్ట్రంలోని ఓ ఆసుపత్రిలోఎమర్జెన్సీ వైద్యం కోసం వచ్చి 8గంటలు వేచి చివరికి ప్రాణాలు కోల్పోయిన 44ఏళ్ళ భారతీయ మూలాలు కలిగిన వ్యక్తి విషాద కథనం మనం విన్నాం.మన దేశంలోనూ అలాంటి పరిస్థితు లే నెలకొని ఉన్నాయి. వైద్యుడు అందుబాటులోకి వచ్చే లోపే ప్రాణాలు కోల్పోతున్న పేషెంట్ల సంఖ్య తక్కువేమీ కాదు. ఇక డబ్బుగల వారికి జబ్బు చేసినా ప్రైవేటు ఆసుపత్రులలో ఎంత ఖర్చు చేసయినా తగిన వైద్యం పొందగలుగుతున్నారు. ఈ మధ్యనే ఒక బడా కార్పొరేట్ ఆసుపత్రి తన ఆదాయం ప్రతి రోగికి తలసరిన 9 శాతం పెరిగి సుమారుల డెబ్బై వేల రూపాయలకు పైగా గిట్టుబాటు అవుతున్నదని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంలో రెండవ త్రైమాసిక ఆర్జన వివరాలు ఆ కార్పొరేట్ ఆసుపత్రిలో పెట్టుబడులు పెట్టిన వాటాదారులకు వీనుల విందుగా ఉండి ఉంటాయిగానీ మనకు తీవ్ర ఆందోళన కలిగిస్తాయి. ప్రజారోగ్య సంరక్షణ పట్ల నాకు ఉన్న అనురక్తి దృష్ట్యా×ప్రభుత్వం సార్వజనీన ప్రజారోగ్య సంరక్షణ కోసం కేవలం మాటలకే పరిమితమైతే సరిపోదనిపిస్తుంది. ఈ విశాల భూభాగంలో నివసించే ప్రతి పౌరుడికీ కావాల్సిన సకల వైద్య సేవలు సులువుగా అందుబాటులోకి తీసుకు రావడానికి ప్రభుత్వం సుధృడమైన కృషి చేపట్టాలి. ఆరోగ్యవంతమైన జనాభా దేశానికి ఎనలేని పెట్టుబడి అని ప్రభుత్వం గ్రహించాలి. అంతేగాక ఆరోగ్యాన్ని మానవ హక్కుగా పరిగణించాలి. ఆ హక్కును పరిపుష్టం చేసే నైతిక లక్ష్యంతో, భౌగోళిక, ఆర్థిక అడ్డంకులను అధిగమించి పౌరులందరికీ సార్వజనీన వైద్య సౌకర్యం కల్పించేలా ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించాలి. ప్రభుత్వం కల్పించాల్సిన ఆరోగ్య సేవలు విస్తృతంగా ఉండాలి. రోగ నివారణ, రోగ నిర్ధారణ, తగిన సమయంలో తగిన వైద్యం అందేలా చూడడం, అవసరమైన మేరకు ఆసుపత్రిలో సంరక్షణ కల్పించడం, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం గురించి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యడం వంటి అంశాలన్నీ నెరవేర్చాలి. కఠోర వాస్తవాలు: క్రియాశీల, సమత్వ, సహానుభూతితో కూడిన ఆర్థికంగా అందరికీ మెరుగైన×ఆరోగ్య వ్యవస్థను అందుబా టులోకి తీసుకురావడానికి ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చెయ్యడం మౌలికమైన అవసరమని గుర్తించాలి. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆర్థికంగా, మానవ వనరుల పరంగా అత్యంత పటిష్టంగా ఇంటింటికీ వైద్య సేవలు, అందించేంత శక్తివంతంగా ఉండాలి. వీటిని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలుగా, విశాల వేదికగా మలచడం ద్వారా అనేకానేక మానవాభివృద్ధి కార్యక్రమాలకు వీటినే మందుపీఠిన ఉండేలా రూపొందించవచ్చు. అయితే ప్రాథమిక ఆరోగ్య సేవలు విడిగా మనజాలవు. కొంత మందికి మరింత మెరుగైన వైద్యం అవసరం పడుతుంది. తీవ్రమైన, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు తగిన వైద్యం అందించేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుబంధంగా సెకండరీ లేదా ప్రాంతీయ వైద్య సేవలు కూడా అందుబా టులోకి తీసుకురావాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 'రిఫరల్' కేంద్రాలుగా పని చెయ్యాలి. అవసరమైన వారికి మెరుగైన, అధునాతన వైద్య సేవలు అందేలా చూడడంతో పాటు ఆసుపత్రి నుండి తిరిగి ఇంటికి వచ్చేశాక కూడా వైద్య పర్యవేక్షణ కొనసాగేలా చూడాలి. ఇదీ ఆదర్శవంతమైన ఆరోగ్య వ్యవస్థ నమూనా. కాని ప్రస్తుతం మన ఆరోగ్య వ్యవస్థ ఈ నమూనాకు అత్యంత దూరంలో ఉందనేది కఠోర వాస్తవం. మన దేశంలో గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య సేవలు అస్తుబిస్తుగా ఉన్నాయి. గిరిజన గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవల అందుబాటు చాలా బలహీనంగా ఉన్నది. ఇక 'జాతీయ ఆరోగ్య కార్యక్రమం'లో తమ స్థానం ఏమిటో తెలియని అయోమయ స్థితిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఈ నేషనల్ హెల్త్ మిషన్‌కు కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధులలో కోతలు పడుతున్నకొద్దీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ డోలాయమాన పరిస్థితులను ఎదుర్కొంటు న్నది.

విలేకరులు కావలెను

రాజకీయ సంచలనాలకు ప్రతీకగా నిలిచిన

డీకే సారధ్యంలో చాటింపు
తెలంగాణ దినపత్రిక

డీకే సారధ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించండి :

సెల్ : 9603754136 - 7386287837

# ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు 'హౌజింగ్ బోర్డ్' విజ్ఞప్తి

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ప్రతినిధి (డీకే చాటింపు):ఇందిరమ్మ ఇండ్ల పథకంపై సందేహాలున్నవాళ్లు తెలంగాణ హౌజింగ్ బోర్డ్ కాల్ సెంటర్ నంబర్(04024603572)కి ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలని సంబంధిత వర్గాలు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు సూచించారు. తప్పుదోవ పట్టించేలా 'మీ సేవ' సెంటర్లవాళ్లు చెప్పే మాటలను వినొద్దని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులను స్వీకరించే జాబితాలో ప్రస్తుతం ఉప్పల్ నియోజకవర్గం లేదని స్పష్టం చేశారు. మీ సేవ' వెబ్‌సైట్‌లోని ఎల్‌ఐజీ వర్గాల ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులో ప్రాజెక్ట్ లొకాలిటీలో భాగంగా 'పోచారం' అనే ఆప్షన్‌ని సెలెక్ట్ చేసి అప్లై చేసుకోవచ్చంటూ కొన్ని 'మీ సేవ' సెంటర్లవాళ్లు అవగాహనా రాహిత్యంతో ప్రజలను మభ్యపెడుతుండటం హౌజింగ్ బోర్డ్ అధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో వారు స్పందించి క్లారిటీ ఇచ్చారు. 'మీ సేవ' సెంటర్లవాళ్లు తమ దగ్గరికి వచ్చే ప్రజలను వారు ఏ నియోజకవర్గంలో నివసిస్తున్నారో స్పష్టంగా తెలుసుకొని ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఆ నియోజకవర్గం ఉందో లేదో చెప్పి దరఖాస్తు తీసుకోవాలని, డబ్బుల కోసం మిడిమిడి జ్ఞానంతో జనాలను ఇబ్బంది పెట్టొద్దని కోరారు.

ఆందోళన వద్దు

ఒక కుటుంబం ఒకసారి అప్లై చేస్తే మరోసారి అప్లై చేయటానికి అవకాశం లేదు. ఒక వేళ అప్లై చేసినా రిజెక్ట్ అవుతుంది. ఇప్పుడు పొరపాటున ఉప్పల్ నియోజకవర్గం నుంచి అప్లై చేస్తే రేప్పొద్దున ఈ నియోజకవర్గాల జాబితాలో ఉప్పల్‌ను చేర్చినప్పుడు మరోసారి అప్లై చేసుకుంటే తిరస్కారానికి గురవుతుంది. కాబట్టి ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, చివరి తేదీ దగ్గరపడుతోందనో, అప్లై చేసుకోవటానికి మనకు మళ్లీ అవకాశం రాదనో కంగారుపడొద్దని అధికార వర్గాలు పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గాన్ని జాబితాలో చేర్చిన తర్వాత మళ్లీ అప్లికేషన్లు తీసుకుంటామని చెప్పారు.

# గోమాతను పూజిద్దాం...గోవులను రక్షిద్దాం....

## వ్యవస్థాపకాచార్య శ్రీ మాన్ శ్రీ జగన్నాథం చక్రపాణి ఆచార్య స్వామి (భరద్వాజస)

### శ్రీ సుదర్శన గోశాల ఆధ్యాత్మిక క్షేత్రం లో గోపూజ భజన కార్యక్రమం

జగిత్యాల, ఆగష్టు 1 (డీకే చాటింపు) జగిత్యాల 09 వార్డ్ శాంతి నగర్ లో శ్రీ సుదర్శన గోశాల ఆధ్యాత్మిక క్షేత్రం లో శుక్రవారం రోజున సాయంకాలం గోపూజ భజన కార్యక్రమం నిర్వహించారు వ్యవస్థాపకాచార్య శ్రీ మాన్ శ్రీ జగన్నాథం చక్రపాణి ఆచార్య స్వామి (భరద్వాజస) సమస్త లోకానికి క్షేమం జరగాలని పాడి పంటలు విశేషంగ వృద్ధి చెందాలని కోరుకుంటు నిర్వహించారు ఈ కార్యక్రమములో ది అఖిల భారత విశ్వకర్మ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బొందుకూరి శ్రీనివాస్ చారితో పాటు, అధిక సంఖ్యలో దంపతులు మరియు మాతలు భక్తులు పాల్గొన్నారు జక్కని రాజేశం ఉప్పుగండ్ల మనోహర్ రెడ్డి ఉప్పుగండ్ల రాజగోపాల్ రెడ్డి ముకుంద్ లాల్ బొందుకూరి శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు



# డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో సర్ కార్యక్రమంపై బి ఎల్ ఏ సమావేశం విజయవంతం-అధ్యక్షతన: డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్

## ముఖ్య అతిథులుగా డివిజన్ సర్ ఇన్‌చార్జి నవారు మల్లారెడ్డి , పి.ఏ. రవీందర్



మహేశ్వరం, (డీకే చాటింపు ) డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ – ూ×= కార్యక్రమంలో భాగంగా ఏ ఎస్ ఆర్ గార్డెన్స్‌లో బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశం జరిగింది. సమావేశానికి: అధ్యక్షత: డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ ముఖ్య అతిథులు డివిజన్ సర్ ఇన్‌చార్జి నవారు మల్లారెడ్డి , పి.ఏ. రవీందర్ పాల్గొన్నవారులి: డివిజన్‌కు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్స్ పెద్ద సంఖ్యలోపాలొగొన్నారు. సర్ కార్యక్రమాన్ని 100% విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రతి బి ఎల్ ఎ తమ బూత్ పరిధిలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ పనిని బాధ్యతాయుతంగా, ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సరిచూడా లని, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, సవరణలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. డాక్టర్స్ కాలనీ డివిజన్ గార్డెన్స్‌లో సర్ కార్యక్ర మంపై బి ఎల్ ఏ సమావేశం. డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో, సర్ ఇన్‌చార్జి నవారు మల్లారెడ్డి , రవీందర్ సమక్షంలో జరిగింది.

# చలో హైదరాబాద్‌కు జెండా ఊపి సెండ్‌ఆఫ్ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హన్మకొండ,కొప్పుల రాజేందర్ (డీకే.చాటింపు.) హనుమకొండ హైదరాబాద్లో జరుగుతున్న తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జెండా ఊపి ఘనంగా సెండ్‌ఆఫ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉర్దూ జర్నలిస్టులు సమాజానికి అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.రాష్ట్ర వార్షికోత్సవ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి బయలుదేరిన జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీయూడబ్ల్యూజేఎఫ్ ఐ.జే.యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, ప్రెస్ క్లబ్ కోశాధికారి అమర్ సీనియర్ జర్నలిస్టు మహమ్మద్ షఫీ ఉర్ రెహ్మాన్ హాజరయ్యారు.ఈ వార్షికోత్సవానికి పాల్గొనడానికి బయలుదేరుతున్న టీయూ డబ్ల్యూ జే ఎఫ్. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సాజిద్ పాషా, ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. నయీం, కోశాధికారి మొహమ్మద్ అమీర్ ఖాన్, సలహాదారులు వహిద్ గుల్షన్, ఉపాధ్యక్షులు మహమ్మద్ మునవర్, జాయింట్ సెక్రెటరీ మాశుక్ షరీఫ్, రియాజుద్దీన్, ఆర్గనైజర్ సెక్రెటరీ యహీయా జబ్రీ, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ బాబర్, సీనియర్ జర్నలిస్టులు మొహమ్మద్ గఫ్ఫార్, మొహమ్మద్ నయీం, మొహమ్మద్ అజీమ్, మొహమ్మద్ అజాజ్, జర్నలిస్టులు మహమ్మద్ బషీర్, ముస్తాక్ హుస్సేన్, హనీఫ్ షరీఫ్, మహమ్మద్ రఫీ జిల్లా కమిటీ సభ్యులు, ఉర్దూ జర్నలిస్టుల బృందం,తదితరులు ఉన్నారు.

# బోనాల పండుగ సందర్భంగా చెక్కుల పంపిణీ కార్యక్రమం

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

మహేశ్వరం, ఆగష్టు 1 (డీకే చాటింపు) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బోనాల పండుగను పురస్కరించుకుని, దేవాలయాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం, జీహెచ్ఎంసీ పరిధిలోని జిల్లెల్ గూడ డివిజన్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి , డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ , స్థానిక కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,



ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బాలాపూర్ టీయూడబ్ల్యూజే సంయుక్త కార్యదర్శిగా రాంబాబు



మహేశ్వరం, (డీకే చాటింపు ) బాలాపూర్ మండలం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా కే.మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జయంత్, సంయుక్త కార్యదర్శిగా బొల్లంపల్లి రాంబాబు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. బాలాపూర్ మండలం నూతన కమిటీ సంయుక్త కార్యదర్శిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న మీడియా మిత్రులకు, అందుకు సహాయ సకారాలు అందించిన జర్నలిస్టులకు, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర, జిల్లా నాయకత్వం సూచనలు, సలహాల మేరకు మండల కమిటీ సభ్యులతో కలిసి స్థానికంగా నెలకొన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటం చేస్తానన్నారు.

# యుబిడి, ఎస్ఇఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం

## మొక్కలు నాటిన విశ్వేశ్వరయ ఇంజనీర్స్ కాలని వాసులు




ఎల్బీనగర్, ఆగష్టు1, డీకే చాటింపు:–మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, అర్బన్ బయోడైవర్సిటీ, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వన మహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ సుధారాణి, సర్కిల్ మేనేజర్ ఎ శ్రీనివాస చారి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్, హార్టికల్చర్ సూపర్ వైజర్ గణేష్ ఎం.ఎం.సి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులు కాలనీ వాసులు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటుదాం వాటిని రక్షిద్దాం వర్షాలను ఆహ్వానిద్దాం అంటూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మంకాల శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోల్నాం అమరనాథ్ యాదవ్, కోశాధికారి ధర్మారెడ్డి, ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాస్ రెడ్డి, ఎం ప్రవీణ్ రెడ్డి, ఐలేష్ గౌడ్, అల్వాల్ గౌడ్, శివ శంకర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, లట్టుపల్లి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ బెల్లంపల్లిలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు...



బెల్లంపల్లి(డీకే చాటింపు ) ప్రభుత్వ పాలిటెక్నిక్, బెల్లంపల్లిలోని మైనింగ్ ఇంజినీరింగ్ మరియు ఆటోమేషన్ అండ్ రోబోటిక్స్ శాఖల ఆధ్వర్యంలో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సింగరేణి కొలరీస్ కంపెనీ లిమిటెడ్ , మందమర్రి డిప్యూటీ జనరల్ మేనేజర్ వేముల మురళి ముఖ్య అతిథిగా,మందమర్రి పర్చేజ్ ఆఫీసర్ జి. బాపు పాల్గొన్నారువారు మాట్లాడుతూ తమ విద్యార్థి దశ అనుభవాలను పంచుకుంటూ, అప్పటి పరిస్థితులను నేటి ఆధునిక సదుపాయాలు, ప్రయోగశాలలు, అధ్యాపకుల సహకారంతో పోల్చి విద్యార్థులకు ప్రేరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అతిథులను శాఖాధిపతులు, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు.ప్రిన్సిపాల్ (ఎఫ్ఏసీ) డా. ఎం. దేవేందర్, అధ్యాపకులు, సిబ్బంది, పాల్గొన్నారు.



# గడ్డి మందుల అక్రమంగా తరలింపు...

## విక్రయంపై పోలీసుల ఉక్కుపాదం..

### నలుగురు నిందితుల అరెస్ట్.. రూ.1.44 లక్షల విలువైన గడ్డి మందులు, వాహనాలు స్వాధీనం....

బెల్లంపల్లి(డీకే చాటింపు) రామగుండం పోలీస్ కమిషనరేట్ మం చిర్యాల జోన్ తాండూర్ సర్కిల్ కార్యాలయంలో డిసిపీ భాస్కర్ వివరాలు వెల్లడించారు.నింధితులు గుండా రాజు, పార్వతి కిరణ్, రుకుం వెంకటేష్ భాస్కర్, పల్లె రవీందర్,లను అదుపులోకి తీసుకు న్నారు మొత్తం: 210 లీటర్ల గడ్డి మందు, మొత్తం విలువ రూ. 1,04,100/-ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ బి.శ్రీనివాస్ రావు, తాండూర్ సీఐ దేవయ్య, భీమిని ఎస్సై కోటేశ్వర్, టాస్క్‌ఫోర్స్ ఎస్సైలు దీకొండ రమేష్, లక్ష్మణ్ రావు, సిబ్బందిలవన్, రాజేందర్, మట్ట రమేష్, మైకాంత్, నీలిగొండ అంజయ్య, ముస్తఫా, రమేష్, కిరణ్ మరియు సుబ్బారావు పాల్గొన్నారు

# మల్లారెడ్డి.. అంతు చిక్కని నాడి!



**హైదరాబాద్,** : తెలంగాణ రాజకీయాల్లో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వైఖరి ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటుండటం, అధికార కాంగ్రెస్ నేతలతోనూ, బీజేపీ అగ్రనేతలతోనూ ఆయన జరిపిన భేటీలతో మల్లారెడ్డి పార్టీ మారడం ఖాయమనే ప్రచారం జోరుగా సాగింది. కానీ ఎప్పుడూ ఆయన బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పానని మాత్రం చెప్పలేదు. ఆ పార్టీలోనే ఉంటానని అంటూంటారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా బోయిన్‌పల్లిలోని తన కార్యాలయంలో వేడుకలు నిర్వహించి తాను ఎప్పటికీ బీఆర్ఎస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు. కానీ, అక్కడ ఆయన ప్రదర్శించిన హావభావాలు, వాతావరణం చూసిన రాజకీయ విశ్లేషకులు ఇది పక్కా డబుల్ గేమ్ అని క్లారిటీకి వచ్చేశారు. కేటీఆర్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మల్లారెడ్డి మెడలో గులాబీ రంగు కండువా ఉన్నప్పటికీ, దానిపై ఎలాంటి బీఆర్ఎస్ పార్టీ గుర్తులు లేవు. అంతేకాకుండా, ఆయన కార్యాలయం వద్ద సాధారణంగా కనిపించే జెండాలు, కేసీఆర్, కేటీఆర్‌ల భారీ కటౌట్లు లేకుండా కేవలం ఒక సాధారణ శుభాకాంక్షల బోర్డుతోనే సర్దేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. బీఆర్ఎస్ పార్టీని వీడే ఆలోచన లేదని పైకి చెబుతున్నా, పార్టీ చిహ్నాలను పక్కన పెట్టడం వెనుక అధిష్ఠానానికి ఒక రకమైన సిగ్నల్ ఇస్తున్నారా అనే చర్చ క్యాడర్‌లో మొదలైంది.ఈ పరిణామాలకు ముందు, మల్లారెడ్డి వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఒక బీఆర్ఎస్ కార్యకర్త రక్తంతో లేఖ రాయడం పెద్ద కలకలమే రేపింది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని పదవులు, అవకాశాలు అనుభవించి.. ఇప్పుడు ప్రతిపక్షంలోకి రాగానే పార్టీకి, కార్యకర్తలకు దూరంగా ఉండటం సరికాదని సదరు కార్యకర్త ఆ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. గులాబీ శ్రేణుల్లో తన ప్రతిష్ట దెబ్బతింటోందని గ్రహించిన మల్లారెడ్డి, ఆ రక్తపు లేఖపై స్పందిస్తూ తనకు పార్టీ మారే ఉద్దేశం లేదని, ఆ లేఖ రాసిన కార్యకర్తను స్వయంగా కలిసి మాట్లాడతానని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది.ఎటు చూసినా మల్లారెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై స్పష్టమైన క్లారిటీ ఇవ్వకుండా సేఫ్ గేమ్ ఆడుతున్నారనే వాదన బలంగా వినిపిస్తోంది. ఒకవైపు పార్టీని విడిచిపెడితే వచ్చే నష్టాలను, వ్యాపార సామ్రాజ్యాలపై పడే ప్రభావాన్ని అంచనా వేస్తూనే.. మరోవైపు బీఆర్ఎస్‌లోనే ఉంటూ సొంత గుర్తులకు, జెండాలకు దూరంగా ఉండటం ద్వారా ఆయన పొలిటికల్ సేఫ్ ఎగ్జిట్ కోసం మార్గం సుగమం చేసుకుంటున్నారని భావిస్తున్నారు.ను బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు జరుగుతు ప్రచారంలో నిజం లేదన్నారు మల్లారెడ్డి. చివరివరకు బీఆర్ఎస్‌లోనే ఉంటానని.. కొంతమంది ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని.. ఎవరూ నమ్మొద్దన్నారు. తాను పార్టీ మారబోతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని నిజం అనుకుని ఓ అభిమాని రక్తంతో లేఖ పంపడం చూసి బాధపడ్డానని చెప్పుకొచ్చారు. లేఖ రాసిన కార్యకర్త ఎవరో తెలుసుకుని త్వరలోనే స్వయంగా కలిసి మాట్లాడతానన్నారు. కేటీఆర్ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని.. ఆయనకు బర్త్ డే విషెస్ తెలియజేశారు. తెలంగాణకు కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతారని.. ఆయన్ను సీఎం కుర్చీలో చూడటమే తన లక్ష్యమన్నారు.మల్లారెడ్డి పార్టీ మారతారనే ప్రచారంతో.. ఇటీవల బీఆర్ఎస్ కార్యకర్త రక్తంతో పంపిన లేఖ వైరల్ అయ్యింది. మల్లారెడ్డి పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారని.. లక్షలాది మంది కార్యకర్తల విశ్వాసాన్ని మల్లారెడ్డి దెబ్బతీస్తున్నారని కార్యకర్త ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తల్ని విస్మరించడం సరికాదని.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు యాక్టివ్‌గా ఉన్న మల్లారెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కార్యక్రమాలకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. అధికార పార్టీ కార్యక్రమాల వేదికలపై మల్లారెడ్డి కనిపించడం వల్ల క్షేత్రస్థాయిలో ఉన్న లక్షలాది మంది కార్యకర్తల్లో తప్పుడు సంకేతాలు వెళుతున్నాయన్నారు.మల్లారెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తల్ని తన సంస్థల్లో పనిచేసే ఉద్యోగులుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు, కేడర్‌కు అండగా ఉండాల్సింది పోయి దూరంగా ఉండటం పార్టీకి నష్టమన్నారు. పార్టీ సిద్ధాంతాలను, కార్యకర్తలను మరచిపోయిన నేతలు చరిత్రలో కనుమరుగైపోవడం ఖాయమన్నారు. పార్టీపై ప్రేమతో లేఖ రాస్తున్నానని.. ఎలాంటి వ్యక్తిగత ద్వేషం లేదన్నారు. ఒక కార్యకర్తగా మనసులో బాధను చెబుతున్నాను అన్నారు. మొత్తానికి మల్లారెడ్డి పార్టీ మార్పు ప్రచారానికి ఎండ్ కార్డ్ వేశారు. తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని మరోసారి తేల్చి చెప్పారు.

# భారీగా పెరగనున్న ఆస్తి పన్ను...

హైదరాబాద్, : హైదరాబాద్ నగరంలోని భవనాలు, స్థలాల యజమానులకు ప్రభుత్వం బిగ్ షాక్ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇప్పటి వరకు కొనసాగుతున్న ఆస్తిపన్ను అసెస్మెంట్ విధానంలో మార్పులు తీసుకువస్తూ పాలకవర్గం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై సాంప్రదాయ అద్దె ప్రాతిపదికన కాకుండా.. మార్కెట్ రేట్లకు అనుగుణంగా పన్నులు వసూలు చేసేందుకు వీలుగా కొత్త బిల్లును సిద్ధం చేసింది. ఈ ప్రతిపాదిత నిబంధనలు అమల్లోకి వస్తే.. పట్టణ ప్రాంతాల్లో నివాస, వాణిజ్య ఆస్తులపై పన్ను భారం ఊహించని రీతిలో పెరగనుంది.హైదరాబాద్ నగరంలోని ఇళ్ల, వాణిజ్య సముదాయాల యజమానులపై ఆర్థిక భారం పెరగనుంది. దశాబ్దాలుగా అమల్లో ఉన్న వార్షిక అద్దె విలువ విధానానికి స్వస్తి పలికి.. దానికి బదులుగా క్యాపిటల్ విలువ ఆధారంగా ఆస్తి పన్నును నిర్ణయించేందుకు ప్రభుత్వం సమగ్ర అర్బన్ రిఫార్మ్స్ (సీయూఆర్ఈ) ముసాయిదా బిల్లులో ప్రతిపాదనలు రూపొందించింది. ఈ నూతన సంస్కరణల వల్ల నగర పరిధిలోని నివాసాల యజమానులతో పాటు వాణిజ్య సముదాయాల యజమానులపై పన్ను భారం పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.కొత్తగా తీసుకురానున్న 'క్యూర్' ముసాయిదా బిల్లు ప్రకారం.. ఆస్తిపన్ను లెక్కించడానికి రిజిస్ట్రేషన్ శాఖ నిర్ణయించే భూమి, భవనాల క్యాపిటల్ విలువనే ప్రధాన ప్రాతిపదికగా తీసుకోనున్నారు. సాధారణంగా రియల్ ఎస్టేట్ రంగానికి అనుగుణంగా మార్కెట్లో భూముల ధరలు, భవనాల విలువలు ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంటాయి. దీనివల్ల పన్ను శాతాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా పెంచకపోయినా, భూముల మార్కెట్ విలువ పెరగడం వల్ల ఆస్తి పన్ను కూడా ప్రతి ఏటా ఆటోమేటిక్‌గా పెరుగుతూ పోతుంది.ఈ కొత్త ముసాయిదా చట్టంలో ఆస్తుల రకాన్ని బట్టి పన్ను శాతాలను ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఇళ్లకు సంబంధించి క్యాపిటల్ విలువపై 0.10 శాతం నుంచి 0.50 శాతం వరకు పన్ను స్లాబ్‌లను వర్తింపజేయాలని ప్రతిపాదించారు. వ్యాపార, వాణిజ్య సముదాయాలు, దుకాణాలకు సంబంధించి క్యాపిటల్ విలువలో 0.20 శాతం నుంచి గరిష్టంగా 2.00 శాతం వరకు పన్ను స్లాబ్‌లను విధించనున్నట్లు స్పష్టం చేశారు.ఈ ప్రతిపాదిత విధానం పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే నగరంలో ఆస్తులు ఉన్న వారిపై ఆర్థికంగా ప్రభావం పడే అవకాశం ఉంది. పెరుగుతున్న భూముల రేట్లకు అనుగుణంగా ఏటా పన్ను పెరిగే నిబంధన ఉండటంతో.. భవిష్యత్తులో పన్ను భారం మరింత పెరగనుందని స్పష్టం అవుతోంది. అది జరిగితే యజమానులు తమపై పడే పన్ను భారాన్ని అద్దెలు పెంచడం ద్వారా పూడ్చుకోవడానికి ప్రయత్నిస్తారు. దీని వల్ల అంతిమంగా భారం అద్దెదారులపైనే పడే అవకాశం ఉంటుంది.

# రాజాసింగ్ కు దారేదీ..?



**హైదరాబాద్,** : తెలంగాణ రాజకీయాల్లో కరడుగట్టిన హిందూత్వ బ్రాండ్‌గా గుర్తింపు పొందిన గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ భవిష్యత్తు ఇప్పుడు సస్పెన్స్‌లో ఉంది. గతంలో రాష్ట్ర నాయకత్వ ఎంపికతో పాటు పలు అంశాలపై తీవ్ర అసంతృప్తి చెంది ఆవేశంతో బీజేపీకి రాజీనామా చేసిన రాజాసింగ్‌కు, క్రమశిక్షణే ప్రాతిపదికగా పనిచేసే కమలం పార్టీ అధిష్ఠానం షాక్ ఇచ్చింది. ఆయన రాజీనామాను ఆమోదిస్తూ కేంద్ర నాయకత్వం నిర్ణయం తీసుకోవడం, ఆయన లేవనెత్తిన అంశాలు అసంబద్ధమైనవి అని తేల్చిచెప్పడం తెలంగాణ బీజేపీలో ఆయన శకం ముగిసిందనే సంకేతాలను స్పష్టంగా పంపింది.రాజీనామా చేసిన తొలినాళ్లలో దూకుడు ప్రదర్శించిన రాజాసింగ్‌కు, ఆ తర్వాతి పరిణామాలతో బీజేపీని వీడడం ఎంతటి ప్రతికూల నిర్ణయమో బోధపడింది. తనకున్న హిందూత్వ రాజకీయ ఐడెంటిటీ బీజేపీతోనే ముడిపడి ఉందనే సత్యాన్ని గ్రహించిన ఆయన, మళ్లీ పార్టీలోకి చేరేందుకు రకరకాల మార్గాల్లో తీవ్రమైన లాబీయింగ్ ప్రారంభించారు. కేంద్ర పెద్దలకు విజ్ఞప్తులు పంపడం, అధిష్ఠానం దృష్టిని ఆకర్షించేందుకు ప్రయత్నించడం వంటివి చేశారు. అయితే, ఎప్పటికప్పుడు అధిష్ఠానానికి, రాష్ట్ర నాయకత్వానికి ఎదురు తిరిగి శ్రుతిమించిన వ్యాఖ్యలు చేసే రాజాసింగ్‌ను మళ్లీ వెనక్కి తీసుకునేందుకు బీజేపీ జాతీయ నాయకత్వం ఏమాత్రం సుముఖంగా లేదని స్పష్టమవుతోంది.ఇదే సమయంలో, బీజేపీ తనను పట్టించుకోకపోవడంతో తీవ్ర నిరాశకు గురైన రాజాసింగ్.. తన అసహనాన్ని శాపనార్థాల రూపంలో వెళ్లగక్కుతున్నారు. రాష్ట్రంలో బీజేపీ బాగుపడదని, పార్టీని నాశనం చేస్తున్నారని విమర్శిస్తూనే మరోవైపు లోపాయికారీగా మళ్లీ ప్రవేశం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. తెలంగాణలో గోషామహల్ నియోజకవర్గం మినహా రాష్ట్రవ్యాప్తంగా సొంత బలం మీద ఓట్లను ప్రభావితం చేసే స్థాయిలో రాజాసింగ్‌కు వ్యక్తిగత ఓటు బ్యాంక్, పార్టీ కేడర్ మద్దతు లేకపోవడం ఆయనకున్న అతిపెద్ద బలహీనత. ఇక్కడ ఆయనకు మరో ప్రాంతీయ పార్టీలో చేరే అవకాశం కూడా లేదు. ఈ క్రమంలోనే రాజాసింగ్ తన రాజకీయ దృష్టిని తెలంగాణ దాటి ఇతర రాష్ట్రాల వైపు మళ్లిస్తున్నట్లు రాజకీయ భావిస్తున్నారు. నేను తెలంగాణలో రాజకీయాలు చేయకపోయినా.. దేశంలో హిందూత్వ కోసం పనిచేస్తాను అని చెబుతున్నారు. తెలంగాణలో కంటే రాజాసింగ్‌కు పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఉత్తరప్రదే వంటి ఉత్తరాది రాష్ట్రాల్లోని హిందూత్వ వర్గాల్లో విస్తృతమైన పాపులారిటీ, క్రియాశీల ఫాలోయింగ్ ఉంది. సకల్ హిందూ సమాజ్ నిర్వహించే పలు సభల్లో ఆయన ప్రసంగాలకు అక్కడి తీవ్ర హిందూత్వ వర్గాల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించింది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో రాజాసింగ్‌కు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. పలు వేదికలపై యోగి సిద్ధాంతాలను, బుల్డోజర్ మార్క్ పాలనను రాజాసింగ్ బహిరంగంగానే కొనియాడారు. యోగి అండదండలతో ఉత్తరప్రదేశ్‌లో గానీ, లేదా తన భావజాలానికి అనుకూలంగా ఉండే మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో గానీ బీజేపీ తరఫున ఒకవేళ అధిష్ఠానం కరుణిస్తే లేదా హిందూత్వ సంస్థల మద్దతుతో కొత్త రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించినా ఆశ్చర్యపోనవసరం లేదు.ఆవేశంలో తీసుకున్న నిర్ణయం వల్ల సొంత నియోజకవర్గమైన గోషామహల్‌కే పరిమితమైన రాజాసింగ్ పరిస్థితి ప్రస్తుతం త్రిశంకు స్వర్గాన్ని తలపిస్తోంది. తెలంగాణలో తలుపులు మూసుకుపోవడంతో, తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి యూపీ, మహారాష్ట్రల రూపంలో ఆయనకు లభించే జాతీయ హిందూత్వ ఇమేజే ఏకైక శరణ్యంగా కనిపిస్తోంది. మరి యోగి ఆదిత్యనాథ్ మద్దతుతో రాజాసింగ్ జాతీయ రాజకీయ వేదికపై రీ-ఎంట్రీ ఇస్తారో లేక తెలంగాణ రాజకీయాల్లోనే మరో కొత్త వ్యూహంతో ముందుకు వస్తారో వేచి చూడాలి.

# 29 నుంచ 45కు పెరగనున్న సిటీ అసెంబ్లీ సీట్లు

**హైదరాబాద్,** : తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అమల్లోకి వస్తే రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం సమూలంగా మారిపోనుంది. ప్రస్తుతం ఉన్న 119 శాసనసభ స్థానాల సంఖ్య ఏకంగా 179 వరకు పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాజ్యాంగ నిబంధనలు, జనాభా లెక్కల ప్రాతిపదికన ప్రతి నియోజకవర్గానికి సగటున 1.95 లక్షల జనాభాను ప్రామాణికంగా తీసుకుంటే.. ఈ ప్రక్రియలో అత్యధికంగా లబ్ధి పొందేది, సీట్లను అదనంగా సాధించుకునేది గ్రేటర్ హైదరాబాద్, దాని చుట్టుపక్కల ఉండే మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలే కానున్నాయి.ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ ఐటీ, రియల్ ఎస్టేట్ రంగాలు విపరీతంగా విస్తరించడం వల్ల గ్రామీణ ప్రాంతాలు, ఇతర జిల్లాల నుంచి నగరానికి వలసలు విపరీతంగా పెరిగాయి. ఫలితంగా పటాన్‌చెరు, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, ఎల్బీనగర్, రాజేంద్రనగర్, కుత్బుల్లాపూర్ వంటి నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య ఆరు నుంచి ఏడు లక్షలు దాటిపోయింది. మిగతా జిల్లాల్లోని ఒక సాధారణ నియోజకవర్గంలో 2 నుంచి 2.5 లక్షల ఓటర్లు ఉంటే, హైదరాబాద్ అర్బన్ కారిడార్‌లోని ఒక్కో స్థానంలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉండాల్సినంత జనాభా కేంద్రీకృతమైంది. ఈ వ్యత్యాసాన్ని సరిదిద్దడమే డిలిమిటేషన్ ప్రధాన లక్ష్యం కానుంది.అంచనాల ప్రకారం.. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల ఉమ్మడి అసెంబ్లీ స్థానాల సంఖ్య ప్రస్తుతం ఉన్న 29 నుంచి ఏకంగా 45కిపైగా పెరిగే అవకాశముంది. పటాన్‌చెరు, శేరిలింగంపల్లి, మేడ్చల్, కూకట్‌పల్లి, మహేశ్వరం వంటి అతిపెద్ద నియోజకవర్గాలను రెండు లేదా మూడు కొత్త సీట్లుగా విభజిస్తారు. దీనివల్ల కేవలం గ్రేటర్ హైదరాబాద్, దాని చుట్టుపక్కల అర్బన్ పరిధిలోనే దాదాపు 16 నుంచి 20 కొత్త అసెంబ్లీ స్థానాలు పుట్టుకొస్తాయి. అంటే, రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా గ్రామీణ ప్రాంతాల కంటే ఈ గ్రేటర్ బెల్ట్ సీట్లే అత్యంత కీలకం కానున్నాయి.ఈ స్థానాల పెంపు ఏ పార్టీకి రాజకీయంగా అడ్వాంటేజ్ ఇస్తుందనేది ఇప్పుడు అసలు సిసలైన చర్చ. నగర ఓటర్లలో మధ్యతరగతి, ఐటీ ఉద్యోగులు, ఆంధ్రా మూలాలున్న సెటిలర్లు, ఉత్తరాది వలసదారులు ఎక్కువగా ఉంటారు. చారిత్రాత్మకంగా గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు మైగ్రెంట్స్ ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో బిజెపి , బిఆర్ఎస్ పార్టీలకు బలమైన ఓటు బ్యాంక్ ఉంది. డిలిమిటేషన్ వల్ల నగర సీట్లు పెరిగితే అర్బన్ క్లాస్, సెటిలర్ ఓటర్ల ప్రభావం మరింత పెరిగి బీజేపీ, బీఆర్ఎస్‌లకు కలిసివచ్చే అవకాశాలు ఎక్కువ . మరోవైపు, కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం గ్రామీణ తెలంగాణలో అత్యంత బలంగా ఉండి, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తక్కువ స్థానాలను కలిగి ఉంది. కాబట్టి అర్బన్ సీట్లు భారీగా పెరిగితే కాంగ్రెస్ తన రాజకీయ వ్యూహాన్ని మార్చుకోవాల్సి వస్తుంది. కాంగ్రెస్ గ్రామీణ ఓటు బ్యాంకును మాత్రమే నమ్ముకుంటే సరిపోదని, నగర నియోజకవర్గాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఈ కొత్త సమీకరణాలు స్పష్టం చేస్తున్నాయి. రూరల్ నియోజకవర్గాల్లో కూడా జనాభా ప్రకారం కొత్త స్థానాలు ఏర్పడతాయి కాబట్టి అక్కడ తులనాత్మకంగా కాంగ్రెస్‌కు పట్టు సాధించే వెసులుబాటు కూడా ఉంటుంది.రాబోయే డిలిమిటేషన్ తెలంగాణ పొలిటికల్ పవర్ సెంటర్‌ను రూరల్ కారిడార్ నుంచి అర్బన్ కారిడార్‌కు మళ్లించబోతోంది. ఏ పార్టీ అయితే గ్రేటర్ హైదరాబాద్ విస్తరిస్తున్న నూతన నియోజకవర్గాల్లో పట్టు సాధిస్తుందో, ఆ పార్టీకే రాష్ట్రంలో అధికార పీఠం దక్కే అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. సామాజిక సమీకరణాలు, వలసదారుల ప్రభావం, ఐటీ-రియల్ ఎస్టేట్ రంగాల విస్తరణే రేపటి తెలంగాణ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించబోతున్నాయి.

# బీఆర్ఎస్ డబుల్ బెడ్ రూమ్...



**హైదరాబాద్,** : హైదరాబాద్ మహానగరంలో సొంతింటి కోసం దశాబ్దాలుగా నిరీక్షిస్తున్న పేద, దిగువ మధ్యతరగతి ప్రజలను మరోసారి రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా స్కెచ్ వేసింది. నగర నడిబొడ్డున ఇందిరమ్మ టవర్స్ పేరుతో రూ. 40 నుంచి రూ. 60 లక్షల విలువైన ఫ్లాట్లను కేవలం రూ. 6 లక్షలకే ఇస్తామంటూ సరికొత్త సెంటిమెంట్ రగిలిస్తోంది. రూ. 5 లక్షల సబ్సిడీ, రిజర్వేషన్ల శాతం, మీ-సేవ దరఖాస్తులు అంటూ సుదీర్ఘమైన నిబంధనల జాబితాను ప్రకటిస్తూ.. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఈ స్కీమ్ తెరపైకి తెచ్చారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.గతంలో కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి, లక్షలాది మంది నుంచి దరఖాస్తులు స్వీకరించి, ఓట్ల పండగ ముగిశాక పేదలను నగరానికి 30-40 కిలోమీటర్ల దూరంలో నిర్మించిన అరకొర ఇళ్లకు పరిమితం చేసింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే కేసీఆర్ ఫార్ములా ను కాస్త రూపుమార్చి అమలు చేస్తోందనే విమర్శలు వస్తున్నాయి. ఉచితం అని చెప్పకుండా.. రూ. 6 లక్షల భాగస్వామ్యం పేరుతో ప్రజల నుంచి ఆశలు రేకెత్తించి, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రయోజనం పొందడానికి ఈ దరఖాస్తుల హంగామా అని ఎక్కువ మంది నమ్ముతున్నారు.ప్రస్తుతం తొలి విడతగా 16 నియోజకవర్గాల్లో ఈ ఇందిరమ్మ టవర్స్ కడతామని చెబుతున్న ప్రభుత్వం, అసలు ఇళ్లకు సరిపడా భూములు ఎక్కడ ఉన్నాయో స్పష్టం చేయడం లేదు. పార్టీ చేస్తున్న విమర్శలను విష ప్రచారం అని కొట్టిపారేస్తున్న కాంగ్రెస్ నేతలు, గత ప్రభుత్వం చేసిన పాత తప్పులనే మళ్లీ పునరావృతం చేస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. మీ-సేవ కేంద్రాలు, వాట్సాప్ నంబర్లు ఇచ్చి దరఖాస్తులు తీసుకోగానే సరిపోదని, అసలు ఇళ్లు ఎప్పటికి పూర్తవుతాయో చెప్పకుండా ఓటర్లను భ్రమల్లో ఉంచడమే కాంగ్రెస్ వ్యూహమన్న విమర్శలు ఉన్నాయి.గతంలో చూపించిన డబుల్ బెడ్‌రూమ్ డ్రీమ్ ఎలాగైతే ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకున్నారో ఇప్పుడు ఇందిరమ్మ టవర్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తరహా పథకాన్ని అమలు చేస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పేదవాడికి నిజంగా ఇల్లు అందుతుందా లేదా అన్నది పక్కనబెడితే.. గ్రేటర్ ఎన్నికల వేళ ఈ ఇందిరమ్మ ఇళ్ల ప్రకటన మాత్రం హైదరాబాద్ రాజకీయాల్లో మరోసారి తీవ్ర కలకలం రేపుతోంది. కానీ ఇప్పటికీ కేసీఆర్ నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు చాలా వరకూ పంపిణీ కాలేదు. కొన్నింటిలో పనులు పెండింగ్ లో ఉన్నాయి.

# పట్నం సోదరులకు పలువురి పరామర్శ

హైదరాబాద్ : మాతృ యోగానికి గురైన పట్నం సోదరులను పలువురు పరామర్శించారు. మాజీ మంత్రి, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, కోడంగల్ మాజీ ఎంఎల్ఏ పట్నం నరేందర్ రెడ్డి ల మాతృ మూర్తి పట్నం రుక్కమ్మ మృతి చెందిన నేపథ్యంలో బంజారాహిల్స్ లోని మహేందర్ రెడ్డి నివాసంలో దుర్గమ్మ పార్థివ దేహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర బాబు లు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.అలాగే ఎంఎల్ఏలు మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ గడ్డం రంజీత్ రెడ్డి, ఎంఎల్సీలు ఏవీఎన్ రెడ్డి,దామోదర్ రెడ్డి మాజీ మంత్రి ఏ. చంద్రశేఖర్, మాజీ ఎంఎల్ఏ లు కేఎస్ రత్నం, కేఎల్ ఆర్, జైపాల్ యాదవ్, వికారాబాద్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారాసింగ్, వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లు సత్యనారాయణ రెడ్డి, కాలే శ్రీకాంత్, మహిపాల్, రవి గౌడ్ తదితరులు పట్నం సోదరులను పరామర్శించారు.

# ఈపీఎఫ్ఓ శుభవార్త.. 31 లక్షల మందికి బెనిఫిట్




ప్రైవేట్ రంగంలో ఉద్యోగుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన గొప్ప సామాజిక భద్రతా పథకం ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్. దీనిని ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నిర్వహిస్తోంది. కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇది పని చేస్తుంది. ఇప్పుడు ఈపీఎఫ్ఓ కు సంబంధించి.. లేబర్ మినిస్ట్రీ ఒక కీలక ప్రకటన చేసింది. ఇది ఒక రకంగా శుభవార్త. ఈపీఎఫ్ఓ ఇన్ఆపరేటివ్ అకౌంట్లకు సంబంధించి అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయం తీసుకుంది. క్లెయిమ్ చేయని వారి పీఎఫ్ ఖాతాల్లో పెద్ద మొత్తంలో నిధులు పోగుబడగా.. వీటిని చందాదారుల ఖాతాల్లోకే బదిలీ చేయాలని నిర్ణయించడం విశేషం. ఈ కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో సుమారు 31 లక్షల మంది వరకు చందాదారులకు ప్రయోజనం దక్కనుంది. అయితే పైలట్ ప్రాజెక్టుగా చేపట్టే తొలి విడతలో సుమారు 7 లక్షల మంది వరకు ఈ ప్రయోజనాలు పొందుతారని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ చెప్పుకొచ్చారు. త్వరలోనే ఇది ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ఈపీఎఫ్ఓవీక్లీ రివ్యూ మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మాండవీయ వివరించారు. ప్రస్తుతానికి 31.86 లక్షల వరకు పీఎఫ్ ఖాతాలు.. నిర్వహణ లేవని (ఇనాపరేటివ్) ఈపీఎఫ్ఓ గుర్తించింది. దీంట్లో సుమారు రూ. 10,903 కోట్ల మేర నిల్వలు ఉన్నట్లు అంచనా వేస్తోంది. వీటిల్లో సుమారు 7.11 లక్షల ఖాతాల్లో రూ. 1000 వరకు మాత్రమే నగదు నిల్వలు ఉన్నట్లు పేర్కొంది. వీటి విలువ మొత్తంగా రూ. 30.52 కోట్లుగా ఉన్నాయి. లేబర్ మినిస్ట్రీ ప్రకారం.. ఈ నిర్వహణలో లేని పీఎఫ్ ఖాతాల్లో 20 ఏళ్లకు పైబడినవి కూడా ఉన్నాయి. దాదాపు మూడేళ్లుగా ఎలాంటి ట్రాన్సాక్షన్ నిర్వహించిన పీఎఫ్ అకౌంట్లను ఇన్ఆపరేటివ్ అకౌంట్లుగా పేర్కొంటారు. ఇప్పుడు ఈపీఎఫ్ఓ కు సంబంధించి.. లేబర్ మినిస్ట్రీ ఒక కీలక ప్రకటన చేసింది. ఇది ఒక రకంగా శుభవార్త. ఈపీఎఫ్ఓ ఇన్ఆపరేటివ్ అకౌంట్లకు సంబంధించి అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయం తీసుకుంది. క్లెయిమ్ చేయని వారి పీఎఫ్ ఖాతాల్లో పెద్ద మొత్తంలో నిధులు పోగుబడగా.. వీటిని చందాదారుల ఖాతాల్లోకే బదిలీ చేయాలని నిర్ణయించడం విశేషం. ఈ కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో సుమారు 31 లక్షల మంది వరకు చందాదారులకు ప్రయోజనం దక్కనుంది. అయితే పైలట్ ప్రాజెక్టుగా చేపట్టే తొలి విడతలో సుమారు 7 లక్షల మంది వరకు ఈ ప్రయోజనాలు పొందుతారనికేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ చెప్పుకొ చ్చారు.

త్వరలోనే ఇది ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఇప్పుడు ఈపీఎ ఫ్ఓ కు సంబంధించి.. లేబర్ మినిస్ట్రీ ఒక కీలక ప్రకటన చేసింది. ఇది ఒక రకంగా శుభవార్త. ఈపీఎఫ్ఓ ఇన్ఆపరేటివ్ అకౌంట్లకు సంబంధించి అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయం తీసుకుంది. క్లెయిమ్ చేయని వారి పీఎఫ్ ఖాతాల్లో పెద్ద మొత్తంలో నిధులు పోగుబడగా.. వీటిని చందాదారుల ఖాతాల్లోకే బదిలీ చేయాలని నిర్ణయించడం విశేషం.

# తెలంగాణలో భారీగా నిరుద్యోగం..!




హైదరాబాద్,: ఇటీవల విడుదలైన గణాంకాల ప్రకారం తెలంగాణలో నిరుద్యోగ సమస్య ఆందోళనకరంగా మారింది. ప్రముఖ ఫైనాన్షియల్ సంస్థ బజాజ్ బ్రోకింగ్, కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 'ఇండియన్ ఎకనామిక్ సర్వే 2025-26' ఆధారంగా ఒక నివేదికను వెల్లడించింది. దీని ప్రకారం ప్రస్తుతం తెలంగాణలో నిరుద్యోగిత రేటు 8.9 శాతానికి చేరుకొని దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.దేశ సగటు నిరుద్యోగిత రేటు 5.2 శాతంగా ఉండగా, తెలంగాణలో అది అంతకంటే 3.7 శాతం ఎక్కువగా ఉంది. ఏపీ (8.2%), కర్ణాటక (8.0%) వంటి పొరుగు రాష్ట్రాల కంటే కూడా తెలంగాణలో నిరుద్యోగం అధికంగా నమోదైంది.2022లో బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ నిరుద్యోగిత రేటు కేవలం 0.7 శాతంగా ఉండేదని, అప్పట్లో ఉపాధి కల్పనలో రాష్ట్రం దక్షిణ భారతదేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని నివేదిక గుర్తు చేస్తోందిగత ప్రభుత్వ హయాంలో నెలకు సగటున 2,037 ఉద్యోగ నియామకాలు జరగగా, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో గత రెండున్నరేళ్లలో ఆ వేగం తగ్గి నెలకు సగటున 566 నియామకాలకు పరిమితమైందని గణాంకాలు చెబుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా, ప్రైవేట్ రంగంలోనూ ఆశించిన స్థాయిలో కొత్త అవకాశాలు రాకపోవడం, ఉన్నఉద్యోగాల్లో కోతలు నిరుద్యోగులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.కొత్త ఉద్యోగనోటిఫికేషన్లు ఆశించిన స్థాయిలో రాకపోవ డం, జాబ్ క్యాలెండర్ అమలులో జాప్యం కారణంగానేరాష్ట్రంలో ఈ పరిస్థితులు నెలకొన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# అలీబాబా క్వెన్ ఎఐ విభాగం అధిపతి రాజీనామా





చైనా టెక్ దిగ్గజం అలీబాబా గ్రూప్ కు చెందిన క్వెన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం అధిపతి లిన్ జున్యాంగ్ తన పదవికి రాజీనామా చేశారు. "బైనా ప్రియమైన క్వెన్," అనిఆయన సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో సంక్షిప్తంగా పోస్టు చేశారు. అయితే ఆయన కారణాలను వెల్లడించలేదు. ఈ ఏడాది క్వెన్ విభాగాన్ని వీడిన మూడవ సీనియర్ అధికారి లిన్. క్వెన్ పోస్ట్-ట్రైనింగ్ విభాగానికి నాయకత్వం వహించిన యు బోవెన్ కూడా రాజీనామా చేసినట్లు చైనీస్ మీడియా సంస్థ లేట్‌పోస్ట్ తెలిపింది.జనవరిలో కోడింగ్ పరిశోధన శాస్త్రవేత్త హుయ్ బిన్యువాన్ నిష్క్రమించారు. నిష్క్రమణలపై స్పందించేందుకు అలీబాబా అధికారులు స్పందించలేదు. ఇదేసమయంలో హాంకాంగ్ మార్కెట్‌లో అలీబాబా షేర్లు 2.8% తగ్గిముగిశాయి. మధ్యాహ్న ట్రేడింగ్‌లో 4% వరకు పతనమయ్యాయి. ఇటీవల క్వెన్ నవీకరించిన ఉత్పత్తులను విడుదల చేసిన రెండు రోజులకే ఈ రాజీనామా చోటుచేసుకుంది. క్వెన్ మొబైల్ యాప్ నెలవారీ క్రియాశీల వినియోగదారులు జనవరిలో 31.05 మిలియన్ల నుంచిలో 203 మిలియన్లకు పెరిగినట్లు ఎఐసిపిబి వెల్లడించింది.

# ఆయుధాల ఉత్పత్తిపై అమెరికా కీలక సమావేశం!



ఇరాన్‌పై జరిగిన తాజా దాడుల అనంతరం తగ్గిన ఆయుధ నిల్వలను పునరుద్ధరించేందుకు అమెరికా ప్రభుత్వం కీలక చర్యలకు సిద్ధమవుతోంది. ఆయుధాల ఉత్పత్తిని వేగవంతం చేసే అంశంపై చర్చించడానికి ట్రంప్ పరిపాలన వైట్ హౌస్ లో అగ్రశ్రేణి రక్షణ కాంట్రాక్టర్ల ప్రతినిధులతో సమావేశం కానుందని రాయిటర్స్ వార్తా సంస్థ వెల్లడించింది.ఈ సమావేశానికి లాక్‌హీడ్ మార్టిన్ మరియు రేథియాన్‌తో వంటి ప్రధాన కంపెనీల కార్యనిర్వాహకులను ఆహ్వానించినట్లు సమాచారం. ఉ తయారీదారులను వేగంగా చర్యలు తీసుకునేలా ఒత్తిడి చేయడంపై ఈ చర్చలు కేంద్రీకృతమవుతాయని ప్రణాళికకు పరిచయమున్న వర్గాలు పేర్కొన్నాయి. అయితే,సోషల్ మీడియా వేదికలో చేసిన ఒక పోస్టులో మాజీ అధ్యక్షుడు ట్రంప్ అమెరికా వద్ద ఆయుధ సామగ్రి "వాస్తవంగా అపరిమితంగా ఉంది" అని, అవసరమైతే ఈ సామగ్రితో యుద్ధాలను "ఎప్పటికీ" విజయవంతంగా కొనసాగించగలమని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో పెంటగాన్ నిల్వల పునరుద్ధరణ చర్యలు, రాజకీయ ప్రకటనల మధ్య వ్యత్యాసంపై చర్చ కొనసాగతోంది.

# హాట్ టాపిక్ గా వైసీపీ నేతల ఆస్తులు!



విజయవాడ: గత పదేళ్ల కాలంలో ఎంపీల ఆస్తుల్లో జరిగిన మార్పులపై ఏడీఆర్ సంస్థ చేసిన తాజా అధ్యయనం దేశ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారి తీసింది. కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా 2014 నుంచి 2024 వరకు వరుసగా మూడు సార్లు గెలిచిన 102 మంది ఎంపీల ఆస్తుల వివరాలను ఈ సంస్థ విశ్లేషించింది. ఈ అధ్యయనంలో అత్యంత వేగంగా ఆస్తులు పెరిగిన ఎంపీల జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు కీలక స్థానాల్లో నిలవడం విశేషంగా మారింది.టాప్ మూడు ఎంపీల్లో ఇద్దరు ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారే కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అంతేకాదు, ఆ ఇద్దరూ ఒకే రాజకీయ పార్టీ అయిన వైసీపీకి చెందిన వారు కావడం మరింత ఆసక్తికర అంశం. రాజంపేట లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మిథున్ రెడ్డి ఆస్తులు పదేళ్లలో ఏకంగా 550 శాతం పెరిగినట్లు ఏడీఆర్ వెల్లడించింది.2014లో ఆయన ఆస్తులు సుమారు రూ.22 కోట్లుగా ఉండగా, 2019 నాటికి రూ.66 కోట్లకు చేరాయి. 2024లో ఇవి రూ.146 కోట్లకు పెరిగినట్లు అఫిడవిట్‌లో నమోదైంది. ఈ వేగవంతమైన పెరుగుదలతో దేశవ్యాప్తంగా అత్యధికంగా ఆస్తులు పెరిగిన ఎంపీల్లో ఆయన మూడో స్థానంలో నిలిచారు.ఇక కడప లోక్‌సభ నియోజకవర్గం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆస్తులు కూడా గణనీయంగా పెరిగాయి. 2014లో ఆయన ప్రకటించిన ఆస్తుల విలువ రూ.7 కోట్లుగా ఉండగా, 2019 నాటికి రూ.18 కోట్లకు చేరింది. 2024 ఎన్నికల సమయంలో ఇవి రూ.40 కోట్లుగా నమోదయ్యాయి. ఆస్తుల పెరుగుదల పరంగా చూస్తే ఆయన దేశంలో 15వ స్థానంలో నిలిచినట్లు ఏడీఆర్ నివేదిక పేర్కొంది.ఈ ఇద్దరిని మించి టాప్ స్థానంలో నిలిచిన ఎంపీ జార్ఖండ్‌కు చెందిన విజయ్ కుమార్ హన్సదక్ అని అధ్యయనం స్పష్టంచేసింది. జార్ఖండ్ ముక్తి మోర్చాపార్టీకి చెందిన ఈనేత రాజ్ మహల్ లోక్‌సభ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2014లో ఆయన ఆస్తులు కేవలం రూ.68.63 లక్షలుగా ఉండగా, 2024 నాటికి రూ.6 కోట్లకు పెరిగాయి. ఇది దాదాపు 804 శాతం పెరుగుదలగా ఏడీఆర్ లెక్కించింది.తెలంగాణకు చెందిన హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆస్తులు కూడా పదేళ్లలో 488 శాతం పెరిగినట్లు నివేదిక వెల్లడిం చింది. ఈ జాబితాలో ఆయన 24వ స్థానంలో నిలిచారు. ఇక ఏపీ నుంచి టీడీపీతరపున గెలిచిన ఏకైక ఎంపీ, ప్రస్తుత కేంద్ర మంత్రిరామ్మోహన్ నాయుడు ఆస్తులు 177 శాతం పెరిగాయి.

ఆస్తులు తగ్గిన అరుదైన ఉదంతంగా కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్ పేరు వినిపిస్తోంది. గుజరాత్‌లోని నవ్‌సారి నుంచి హ్యాట్రిక్ విజయాలు సాధించిన ఆయన ఆస్తులు పదేళ్లలో 47 శాతం తగ్గినట్లు తేలింది. 2014లో రూ.74.47 కోట్లుగా ఉన్న ఆయన ఆస్తులు 2024 నాటికి రూ.39.49 కోట్లకు తగ్గాయి. మొత్తంగా దేశవ్యాప్తంగా ఎంపీల ఆస్తుల సగటు పెరుగుదల 110 శాతంగా ఉందని ఏడీఆర్ నివేదిక వెల్లడించింది. టాప్ 10లో ఐదుగురు బీజేపీ ఎంపీలు ఉండగా, వైసీపీ రెండో స్థానంలో నిలవడం గమనార్హంగా మారింది.

# చాట్‌జిపిటికి పెంటాగన్‌తో ఒప్పందం దెబ్బ..!

అమెరికా రక్షణ శాఖ (పెంటాగన్)తో ఓపెన్ ఎఐ కుదుర్చుకున్న వివాదాస్పద ఒప్పందంపై యూజర్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రత్యర్థి సంస్థ ఆంత్రోపిక్ తమఎఐ సాంకేతికతను సామూహిక నిఘాకు లేదా అటానమస్ ఆయుధాలకు ఉపయోగించకూడదని నిబంధన విధించడంతో పెంటాగన్ ఆ సంస్థను పక్కన పెట్టింది. ఆ వెంటనేచాట్‌జిపిటి మాతృసంస్థ ఓపెన్ ఎఐ రంగంలోకి దిగి ఈ ఒప్పందాన్ని సొంతం చేసుకోవడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీని ఫలితంగా అమెరికాలో చాట్‌జిపిటి యాప్ తొలగింపులు (అన్‌ఇన్‌స్టాల్) ఒక్కసారిగా 295 శాతం పెరగగా, వన్‌స్టార్ రేటింగ్‌లు 775 శాతం పెరిగాయి. ఎఐ సాంకేతికతను అమెరికన్లపై నిఘా పెట్టడానికి, యుద్ధాల్లో ఉపయోగించడానికి ఓపెన్ ఎఐ అంగీకరించడంతో నిరసన వ్యక్తం అవుతోంది. రక్షణ ఒప్పందాలకు దూరంగా ఉంటామని ప్రకటించిన ప్రత్యర్థి సంస్థ ఆంత్రోపిక్‌కి చెందిన క్లాడ్ యాప్ డౌన్‌లోడ్లు 88 శాతం పెరిగి, అమెరికా యాప్ స్టోర్‌లో నంబర్ వన్ స్థానానికి చేరుకుంది.ఈ వివాదంపై ఓపెన్ ఎఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మాన్ స్పందిస్తూ.. పెంటాగన్ ఒప్పందం జరిగిన తీరు అస్తవ్యస్తంగా ఉందని అంగీకరించారు. ఆంత్రోపిక్‌తో పెంటాగన్‌కు విభేదాలు వచ్చిన వెంటనే ఈ ఒప్పందం చేసుకోవడం వల్ల యూజర్లకు తప్పుడు సంకేతాలు వెళ్లాయన్నారు. తమ ఎఐ సాంకేతికతను అమెరికన్లపై నిఘా పెట్టడానికి లేదా అటానమస్ ఆయుధాల తయారీకి ఉపయోగించకూడదనే నిబంధనలను స్పష్టం చేసినాకే తాము రక్షణ శాఖతో కలిసి పనిచేస్తున్నామని ఆయన వివరించారు.

# జంతు పరిరక్షణ అందరి బాధ్యత...

హక్కులు కేవలం మనిషికే కాదు జంతువులకూ ఉండాలన్న ఉద్దేశ్యంతో యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ అనిమల్ రైట్స్‌ని ప్రకటించారు. ఈ డిక్లరేషన్‌ని 1998లో ప్రపంచ దేశాలు ఆమోదించాయి. మానవ హక్కుల దినమైన డిసెంబర్ 10న జంతువుల హక్కుల దినంగా చేయడం ద్వారా మనుషులు, జంతువులు ఒకటేనన్న సందేశం అందరికీ అందించడమే ఈ దిన ప్రధాన లక్ష్యం. మాంసం కోసం, వినోదం కోసం మానవులు అనేక రకాలుగా జంతువుల ప్రాణాలు తీస్తున్నారు. తమ వృత్తులకు, అవసరాలకు జంతువులను ఉపయోగించు కుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు. జంతు సంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా గానీ, నిర్లక్ష్యంగా గానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భూమి మీద మనుషులతో పాటు ఎన్నో రకాల జంతువులూ ఉన్నాయి.

వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. జీవం నుండి జీవం రావడం మాత్రమే కాదు. ఒక జీవ జాతి అదే జీవ జాతి నుండి మాత్రమే ఉత్పన్నం అవుతుంది. అయితే భూమి ఆవిర్భవించిన తరవాత పుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు కనుమరుగై పోతున్నాయి. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధి చేయడం, ప్రధానంగా జంతువుల హక్కులను కాపాడటం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. మానవుడికి, జంతువులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ దినోత్సవం తెలియుజేస్తుంది. భారత దేశంలో పశ్చిమ కనుమలు, నల్లమల కొండలు, శేషాచలం కొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్యప్రాంతం విభిన్న జంతు జీవ జాలానికి నిలయంగా ఉన్నాయి. దేశంలో అడవులు అన్యాక్రాంతమవుతున్నాయి. ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో బాసిల్లే అటవీ ప్రాంతాలు రాను రాను కనుమరుగై పోతున్నాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణుల వేట యధేచ్ఛగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణా రహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకీ, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ జంతు దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి.



జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవే ప్రధానం. జంతు సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు ఏటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు.. వన్యప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకరారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్ద ఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడకు ముప్పుగా మారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణుల జనారణ్యంలోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించడానికి మొట్టమొదటి సారిగా 1898లో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడు లోని వేదాంతంగల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్యప్రాణి జాతీయ పార్కు 'హేలీ'ని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అని పిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కుల సంఖ్య 102. 1976లో జరిగిన రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం వన్యప్రాణి సంరక్షణ పౌరుల ప్రాథమిక విధి. ఆదేశిక సూత్రాల్లో కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొన్నారు. జాతీయ వన్యప్రాణి చట్టం 1972, వన్యప్రాణులను వేటాడటాన్ని పూర్తిగా నిషేధించింది. ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 1972లో వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం వన్య ప్రాణుల వేట నిషేధం. జంతువులపట్ల జాలి, పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51 ఎ అధికరణం పౌరుల ప్రాథమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం ధృవపరుస్తున్నది. భారత పార్లమెంటు రూపొందించిన జంతువులపట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11 (1) నుండి (ఓ), ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడంవంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిసారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్ళు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్ళే వారికి రూ 100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షా స్మృతి సెక్షను 428 మరియు 429 కింద జంతువులను భయపెట్టడం గాయపరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయ కంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు. జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, జంతువులకూ తగిన గౌరవాన్ని అందజేయడం అందరి బాధ్యత. జంతువులపట్ల మరింత మానవీయంగా ప్రవర్తించడం, ఈ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడం అవసరం. వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణుల వేట యధేచ్ఛగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణా రహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం.

# రెంటికీ చెడ్డా చెవిరెడ్డి




**తిరుపతి** : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒకప్పుడు అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, నమ్మినబంటుగా చక్రం తిప్పిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు తీవ్ర అంధకారంలో పడినట్లే కనిపిస్తోంది. పార్టీలో ఆయనకు దక్కిన ప్రాధాన్యత, హోదా మరే నాయకుడికీ లభించలేదనడంలో సందేహం లేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఏకంగా ఒంగోలు లోక్‌సభ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు అప్పగించడమే కాకుండా, ఎంపీ టికెట్ ఇచ్చి మరీ బరిలోకి దించారు. కానీ, మారిన పరిస్థితులు, అంతర్గతంగా బయటపడిన సంచలన నిజాలు జగన్ మోహన్ రెడ్డికి తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించాయని, ఫలితంగానే చెవిరెడ్డిని పార్టీ యాజమాన్యం పూర్తిగా పక్కన పెట్టేసిందనే చర్చ వైసీపీ వర్గాల్లో తీవ్రంగా సాగుతోంది. జగన్ ఆగ్రహానికి ప్రధాన కారణం లిక్కర్ స్కామ్ వ్యవహారమేనని పార్టీ వర్గాలు నమ్ముతున్నాయి. పాలనలో మద్యం విధానం రూపకల్పన, డిస్టిలరీల వ్యవహారాల్లో చెవిరెడ్డి కీలక పాత్ర పోషించారని, అయితే ఆ ప్రక్రియలో జగన్ రెడ్డికి, పార్టీకి తెలియకుండా పెద్ద ఎత్తున నిధులు మళ్లించి, తన స్వప్రయోజనాల కోసం డబ్బులు మిగుల్చుకున్నారని సిట్ లెక్కల్లో తేలింది. మద్యం కుంభకోణంలో సొంత మనుషులే తనను మోసం చేశారనే క్లారిటీ జగన్‌కు రావడంతో, చెవిరెడ్డి పట్ల ఉన్న నమ్మకం కాస్తా తీవ్ర అసంతృప్తిగా మారింది. ఆ దెబ్బతోనే ఆయనకు జగన్ దగ్గర ఎంట్రీ బంద్ అయిందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌లో నిత్యం దర్శనమిచ్చే చెవిరెడ్డి, ఇప్పుడు కనీసం జగన్ పక్కన నిలబడే అర్హతను కూడా కోల్పోయినట్లయింది. గత కొన్ని నెలలుగా జగన్ మీడియా సమావేశాల్లో కానీ, ముఖ్యమైన పార్టీ సమావేశాల్లో కానీ ఆయనెక్కడా కనిపించకపోవడం ఈ ఊహాగానాలకు బలాన్ని చేకూరుస్తోంది. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డికి తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున టికెట్ దక్కే అవకాశాలు దాదాపు శూన్యమని పొలిటికల్ కారిడార్‌లో టాక్ నడుస్తోంది. పరిస్థితిని బట్టి చంద్రగిరి నియోజకవర్గం నుంచి ఆయన కుమారుడు మోహిత్ రెడ్డికి ఏమైనా అవకాశం కల్పిస్తారా అంటే.. అప్పటివరకు ఉండే రాజకీయ సమీకరణాలు, జగన్ ఆలోచనా విధానాన్ని బట్టి అది కూడా అనుమానాస్పదమేనని తెలుస్తోంది. సజ్జల వర్గం గనుక చెవిరెడ్డిని మరింతగా టార్గెట్ చేస్తే, ఆయన ఇక వైసీపీలో మనుగడ సాగించడం అసాధ్యమనే భావనకు పార్టీ శ్రేణులు వస్తున్నాయి. జగన్ దయ కోల్పోయిన నాయకుడికి వైసీపీలో భవిష్యత్తు లేదనేది బహిరంగ సత్యం. కష్టకాలంలో పార్టీకి అండగా ఉండాల్సిన నాయకుడే నమ్మకద్రోహం' చేశాడనే ముద్ర పడటంతో, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాజకీయ జీవితానికి గండం తెచ్చి పెట్టింది. సజ్జల వ్యూహాలకు బలైపోతున్న చెవిరెడ్డి, వైసీపీని వీడి వేరే దారి చూసుకుంటారా లేక రాజకీయంగా మౌనం పాటిస్తూ కాలానికి వదిలేస్తారా అనేది వేచి చూడాల్సిందే. ఏది ఏమైనా, వైఎస్ జగన్ సొంత గుడారంలో చెవిరెడ్డి చాప్టర్ దాదాపు ముగింపునకు వచ్చిందనేది ఎక్కువ మంది నమ్ముతున్న అంశం.

# ప్రత్యక్ష ఎన్నికల దిశగా అడుగులు



**విజయవాడ,** : ఆంధ్రప్రదేశ్ రాజకీయం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఓ భారీ మలుపు తిరగబోతోంది. స్థానిక సంస్థల్లో ఏళ్ల తరబడి శాపంగా మారిన క్యాంప్ రాజకీయాలు , బేరసారాలు, బెదిరింపులకు శాశ్వతంగా చరమగీతం పాడేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత కీలకమైన ప్రజాస్వామ్య సంస్కరణకు రూపకల్పన చేస్తున్నారు. మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, జిల్లా పరిషత్ ( చైర్మన్లు, మండల పరిషత్ అధ్యక్షులను ప్రజలే నేరుగా ఎన్నుకునే ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని పునరుద్ధరించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. పరోక్ష ఎన్నికల పేరిట స్థానిక సంస్థల్లో సాగుతున్న ప్రజాస్వామ్య హననాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లు భావిస్తున్నారు. పరోక్ష ఎన్నికల విధానంలో గ్రామ, వార్డు స్థాయి ప్రజాప్రతినిధులను ఎన్నుకున్న తర్వాత, వారు తమ నాయకుడిని ఎన్నుకుంటారు. ఈ క్రమంలో అధికార బలం, ఆర్థిక ప్రాబల్యం, పోలీసు వ్యవస్థ దుర్వినియోగం పీక్ స్టేజ్‌కు చేరుకుంటాయి. మెజార్టీ రాని అధికార పార్టీలు కూడా ప్రతిపక్షాల నుంచి గెలిచిన ప్రజాప్రతినిధులను రిసార్టులకు తరలించడం, క్యాంపులు నిర్వహించడం, రకరకాల ఒత్తిళ్లకు గురిచేసి తమవైపు తిప్పుకోవడం ఆనవాయితీగా మారింది. చివరికి ప్రజల తీర్పు ఒకటైతే, పీఠంపై కూర్చునేది మరొకరయ్యే పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ అక్రమ సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే ప్రజల చేతికే నేరుగా ఓటు హక్కు ఇవ్వడమే ఏకైక మార్గమని భావిస్తున్నారు. సాధారణంగా ఏ అధికార పార్టీ కూడా ఇటువంటి ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని తీసుకురావడానికి సాహసించదు. ఎందుకంటే, పరోక్ష విధానం ఉంటే వార్డుల్లో సీట్లు తగ్గినా, సర్పంచ్ లేదా కౌన్సిలర్లను లొంగదీసుకుని మున్సిపాలిటీలు, జడ్పీలను కైవసం చేసుకునే వెసులుబాటు అధికారంలో ఉన్న పార్టీకి ఉంటుంది. అయితే, అక్రమ మార్గాల్లో పీఠాలను దక్కించుకునే సంస్కృతి కంటే, పారదర్శకమైన ప్రజా తీర్పుకే ప్రాధాన్యత ఇవ్వాలనేది సీఎం చంద్రబాబు వ్యూహంగా కనిపిస్తోంది. పరోక్ష ఎన్నికల్లో జరిగే కోట్లాది రూపాయల బేరసారాలకు స్వస్తి పలికితే, స్థానిక సంస్థల్లో జవాబుదారీతనం పెరుగుతుందనేది నమ్మకం. గత చరిత్రను పరిశీలిస్తే.. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. 1987లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలో తొలిసారిగా మున్సిపల్ చైర్మన్లు, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులకు నేరుగా ప్రజలే ఓటు వేసే విధానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తర్వాత 2000వ దశకం ప్రారంభంలో చంద్రబాబు హయాంలోనూ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లను నేరుగా ఎన్నుకునే పద్ధతి నడిచింది. అయితే, కౌన్సిల్‌లో ఒక పార్టీకి మెజార్టీ ఉండి, మేయర్, చైర్మన్ మరొక పార్టీకి చెందినవారు గెలిస్తే పాలనలో ప్రతిష్టంభన ఏర్పడుతోందనే నెపంతో తర్వాతి ప్రభుత్వాలు మళ్లీ పరోక్ష విధానానికే మొగ్గు చూపాయి. చట్టపరమైన కోణంలో చూస్తే.. భారత రాజ్యాంగంలోని 243అ పంచాయతీలు, 243ఖ మున్సిపాలిటీలు నిబంధనల ప్రకారం స్థానిక సంస్థల అధ్యక్షుల ఎన్నికల విధానాన్ని నిర్ణయించే సర్వాధికారాలు రాష్ట్ర శాసనసభలకే ఉన్నాయి. దీనికోసం ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం-1994 , అలాగే ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం-1965 , మున్సిపల్ కార్పొరేషన్ల చట్టం-1994లకు అసెంబ్లీలో సవరణలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత కూటమికి అసెంబ్లీలో అత్యధిక మెజార్టీ ఉన్నందున, ఈ చట్టసవరణ చేయడం ప్రభుత్వానికి సునాయాసమైన ప్రక్రియే కానుంది. ఈ ప్రత్యక్ష విధానం అమల్లోకి వస్తే రాజకీయ పార్టీలపై, స్థానిక నాయకత్వంపై తీవ్ర ప్రభావం పడనుంది. కేవలం డబ్బు సంచులతో కౌన్సిలర్లను కొనుగోలు చేసే ధనస్వామ్య నాయకులకు కాలం చెల్లి, ప్రజల్లో మంచి గుర్తింపు, ఆమోదయోగ్యత ఉన్న నాయకులకే పార్టీలు బీ-ఫారాలు ఇవ్వాల్సి వస్తుంది. ఒక వేళ కౌన్సిల్‌లో ప్రతిపక్షాల బలం ఎక్కువగా ఉన్నా, ప్రజల చేత నేరుగా ఎన్నుకోబడిన మేయర్, చైర్మన్ బడ్జెట్ ఆమోదం, పాలనా నిర్ణయాల్లో అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. అధికారంలో ఉండి కూడా పరోక్ష లబ్ధిని వదులుకుని ప్రత్యక్ష ఎన్నికలకు వెళ్లడం అనేది ఒక రాజకీయ తెగువగా అభివర్ణించవచ్చు.

# ‘మీభూమి బ్లాక్ చెయిన్’




**విజయవాడ** : భూ రికార్డుల నిర్వహణలో సాంకేతిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల్లో విడివిడిగా ఉన్న భూ సమాచారాన్ని ఒకే వేదికపైకి తీసుకువస్తూ, రాష్ట్రంలోని భూ రికార్డులకు సింగిల్ సోర్స్ ఆఫ్ ట్రూత్‌గా నిలిచే ‘మీభూమి?బ్లాక్ చెయిన్’ వ్యవస్థను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. కర్నూలు, చిత్తూరు, బాపట్ల, కృష్ణా, తూర్పుగోదావరి, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల కలెక్టర్లు వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రస్తుతం వెబ్‌ల్యాండ్ ద్వారా భూ రికార్డులు డిజిటలైజ్ అయినప్పటికీ, రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల్లో సమాచారం వేర్వేరుగా ఉండటం వల్ల డేటా వ్యత్యాసాలు, రికార్డుల్లో మార్పులను గుర్తించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా మీ భూమి?బ్లాక్ చెయిన్ వ్యవస్థను రూపొందించారు. ఔఎఅ ఆంధ్రప్రదేశ్, ఔఎఅ బెంగళూరులోని సెంటరాఫ్ ఎక్స్ లెన్స్ ఇన్ బ్లాక్ చెయిన్ టెక్నాలజీ సంస్థలు సంయుక్తంగా హైపర్ లెడ్జర్ ఫ్యాబ్రిక్ టెక్నాలజీతో ఈ వ్యవస్థను అభివృద్ధి చేశాయి. ఈ వ్యవస్థలో ప్రతి భూ పార్సెల్‌కు ప్రత్యేక బ్లాక్‌చెయిన్ గుర్తింపు కల్పిస్తారు. ప్రతి లావాదేవీ టాంపర్-ప్రూఫ్, సెక్యూర్టీతో జరగనుంది. భూ రికార్డుల్లో ఎలాంటి మార్పు చేయాలన్నా ప్రభుత్వం నిర్దేశించిన ఆన్‌లైన్ సేవల ద్వారానే ఇకపై సాధ్యమవుతుంది. ఒక భూ పార్సెల్‌కు సంబంధించిన అన్ని రకాల లావాదేవీలు, వాటి ప్రతి వెర్షన్ సహా శాశ్వతంగా నమోదయ్యేలా వ్యవస్థను తీర్చిదిద్దారు. ఇక ప్రతి లావాదేవీని ఏ అధికారి, ఎప్పుడు నిర్వహించారనే వివరాలు కూడా శాశ్వతంగా రికార్డుల్లో ఉంటాయి. రికార్డుల్లో ఏమైనా వ్యత్యాసం ఉంటే లావాదేవీ వెంటనే ఆగిపోయేలా వ్యవస్థను రూపొందించారు. రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలను ఒకే వేదికపైకి తీసుకువస్తున్న ఈ వ్యవస్థలో ప్రస్తుతం ఆటో మ్యూటేషన్, సబ్-డివిజన్, ఎక్స్‌టెంట్ కరెక్షన్ సహా ఎనిమిది పౌర సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. వ్యవసాయం, మత్స్యశాఖ, గనులు, పరిశ్రమలు, విద్యుత్ శాఖ, సీఆర్‌డీఏ, ఆర్థిక సంస్థలు వంటి విభాగాలు కూడా అవసరమైన మేరకు ఈ సమాచారాన్ని వినియోగించుకునే అవకాశాన్ని కల్పించారు. మొదటి దశలో కర్నూలు, చిత్తూరు, బాపట్ల, కృష్ణా, తూర్పుగోదావరి, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల పరిధిలోని అస్పరి, పెనుమూరు, రేపల్లె, గన్నవరం, కడియం, గుమ్మలక్ష్మీపురం, కొత్తవలస మండలాల్లో ఈ పైలట్ ప్రాజెక్టుగా అమలుకానుంది. ఈ పైలట్ ప్రాజెక్టులో 89 రీ-సర్వే గ్రామాలు, 1,37,763 ల్యాండ్ పార్సెల్ మ్యాప్‌లు కవర్ అవుతున్నాయి.

# అమర్ రాజా చుట్టూ రాజకీయం



**గుంటూరు** : తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లి గిగా కారిడార్‌లో అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ సంస్థకు చెందిన అడ్వాన్స్‌డ్ కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ విజయవంతంగా ప్రారంభమవ్వడం పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపింది. నాలుగు దశాబ్దాలుగా చిత్తూరు నేలను కేంద్రంగా చేసుకుని ఎదిగిన ఒక స్వదేశీ దిగ్గజ సంస్థ, ఏకంగా 9,500 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించే లిథియం-అయాన్ గిగాఫ్యాక్టరీ ప్రాజెక్టును పొరుగు రాష్ట్రానికి తరలించాల్సి రావడంపై ఏపీలో రాజకీయం ప్రారంభమయింది. ఈ పరిణామాన్ని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రంగానికి జరిగిన తీరని లోటుగా అభివర్ణిస్తూ, తెలుగుదేశం పార్టీ గతాన్ని తవ్వి తీస్తూ వైఎస్సార్‌సీపీపై తీవ్రంగా విమర్శలు చేస్తోంది. ఈ ప్రారంభోత్సవం వెనువెంటనే ఏపీ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమాల వేదికగా చేసిన ప్రకటన ఏపీ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అమరరాజా సంస్థపై సాగిన రాజకీయ కక్షసాధింపు చర్యలు, వేధింపుల కారణంగానే రాష్ట్రం ఒక చారిత్రక పారిశ్రామిక అవకాశాన్ని కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరరాజా ఛైర్మన్ గల్లా జయదేవ్ కుటుంబానికి ఏపీ సమాజం క్షమాపణలు చెప్పాల్సిన పరిస్థితిని గత ప్రభుత్వం తెచ్చిపెట్టిందని, నాటి జగన్ రెడ్డి సర్కార్ అవలంబించిన విధ్వంసకర విధానాలే ఈ ప్రాజెక్ట్ తెలంగాణ పాలమూరు రంగానికి వెళ్లడానికి కారణమని లోకేష్ తో పాటు టీడీపీ శ్రేణులు తీవ్రస్థాయిలో విమర్శలు ప్రారంభించాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమరరాజా గ్రూప్‌ను రాజకీయ లక్ష్యంగా చేసుకుని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్న ఆరోపణలు ఉన్నాయి. గల్లా జయదేవ్ టీడీపీ ఎంపీగా ఉండటంతో, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ద్వారా ప్లాంట్ల మూసివేత నోటీసులు ఇవ్వడం, విద్యుత్ , నీటి సరఫరాను అడ్డుకోవడం, కేటాయించిన 253 ఎకరాల పారిశ్రామిక భూములను రద్దు చేసేందుకు ప్రయత్నించడం వంటి చర్యలు చోటుచేసుకున్నాయి. ఈ తీవ్ర ఒత్తిళ్లు, అనిశ్చితి వాతావరణాన్ని తట్టుకోలేకనే అమరరాజా తన భవిష్యత్ విస్తరణ అయిన లిథియం-అయాన్ ఈవీ బ్యాటరీ క్లస్టర్‌ను తెలంగాణకు తరలించాల్సి వచ్చిందని పారిశ్రామిక నిపుణులు సైతం విశ్లేషిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో ఒకరి నష్టం మరొకరికి లాభంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ యువతకు రావాల్సిన వేలాది ఉద్యోగాలు, రాష్ట్రానికి దక్కాల్సిన కోట్ల రూపాయల పన్ను ఆదాయం నేడు తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాకు దక్కాయి. తెలంగాణ ప్రభుత్వం సమకూర్చిన అనుకూల వాతావరణంతో దివిటిపల్లి వద్ద అమరరాజా తన ఆసియాలోనే అతిపెద్ద గిగాఫ్యాక్టరీల్లో ఒకదానిని సాకారం చేసుకుంటోంది. చిత్తూరు ప్రాంతంలో ఉపాధి ఆశలు అడుగంటిపోగా, పొరుగు రాష్ట్రం గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారడంపై రాయలసీమ ప్రజల్లోనూ, వ్యాపార వర్గాల్లోనూ తీవ్ర అసంతృప్తి నెలకొంది. ప్రస్తుతం ఏపీలోని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఈ అంశాన్ని ఒక పదునైన కేస్ స్టడీగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పక్కా వ్యూహం సిద్ధం చేసింది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అవలంబించిన కక్షసాధింపు పారిశ్రామిక విధానాలు ఎవరికీ శ్రేయస్కరం కావని, దాంతో రాష్ట్ర ప్రతిష్ట ఏ విధంగా దెబ్బతిన్నదో వివరించడానికి జిల్లాల వారీగా ప్రచారానికి సిద్ధమవుతోంది. గతం గడిచిపోయినా.. అమరరాజా గ్రూప్ ఏపీలో చేపట్టబోయే ఏ ఇతర నూతన విస్తరణ ప్రాజెక్టులకైనా తమ ప్రభుత్వం ఎర్ర తివాచీ పరుస్తుందని, పూర్తి సహకారాన్ని అందిస్తుందని నారా లోకేష్ పునరుద్ఘాటించారు. కేవలం ఒక్క అమరరాజాయే కాకుండా, గతంలో రాష్ట్రం నుంచి బయటకు వెళ్లిపోయిన సుజలాన్, ఫాక్స్‌కాన్ అసెంబ్లీ యూనిట్లు, ఇతర చిన్న-తరహా పరిశ్రమల నిర్వాహకులకు మళ్లీ భరోసా కల్పిస్తూ ఏపీలో పారిశ్రామిక పునరుజ్జీవనానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇది ‘జగన్ మార్క్ పాలనా వైఫల్యం’పై పోరాటానికి టీడీపీకి దొరికిన బలమైన ఆయుధంగా మారింది. రాబోయే రోజుల్లో ఈ పారిశ్రామిక రాజకీయం ఏపీలో మరింత వేడెక్కడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఆర్గానిక్ బాటలో జగన్



**ఏలూరు** : డిజిటల్ ప్రపంచంలో పెయిడ్ ట్రాఫిక్ కోసం చాలా మంది డబ్బులు కడుతూంటారు. తమ పోస్టులకు రీచ్ రావడానికి.. తాము చేసే ప్రకటనల్ని ఎక్కువ మంది చూడటానికి.. తమ వీడియోలను ఎక్కువ మంది చూడటానికి డబ్బులు కడుతూంటారు. అయితే నిజానికి అలా కట్టడం వల్ల ఎక్కువ మంది చూడరు. నెంబర్స్ మాత్రమే కనిపిస్తాయి. అంటే ప్రయోజనం కనిపిస్తుంది కానీ.. పనికి రాదు. జగన్ రెడ్డి కూడా అదే మార్క్ రాజకీయాలు చేస్తున్నారు. పూర్తిగా పెయిన్ పాలిటిక్స్ చేస్తూ?ఆర్గానిక్ బాటను మర్చిపోయారు. రాజకీయ నాయకుడు ఏదైనా కార్యక్రమం చేస్తే ప్రజల భాగస్వామ్యం ఉండేలా చేసుకోవాలి. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన, సహజమైన సమస్యలను పట్టుకుని బాధితుల మధ్యకు వెళ్తున్నప్పుడు వారిని కలవాలి. కానీ జగన్ రెడ్డి ఆ సమస్య పేరుతో తాను ఓ డ్రామా సృష్టించుకుని దానిలో నటించి వెళ్లిపోతారు. సమస్య ఏదైనా సరే, దాని చుట్టూ కొంతమంది నేతలతో ఒక ఆర్టిఫిషియల్ డ్రామా నడిపిస్తే చాలు రాజకీయం చేయవచ్చని జగన్ భావిస్తున్నారని, కానీ ఈ వ్యూహం ప్రజల్లో ఆయన నమ్మకాన్ని మరింత దిగజారుస్తోంది. ఇటీవల అక్వా రైతులు తీవ్రమైన సంక్షోభంలో ఉన్నారంటూ వైఎస్సార్‌సీపీ పెద్ద ఎత్తున హడావుడి చేసింది. అయితే, క్షేత్రస్థాయిలో అక్వా రైతుల వద్దకు వెళ్లి వారి బాధలు వినకుండా.. ఫేక్ సభ పెట్టి .. పార్టీ నేతలతో మాట్లాడి డ్రామా పాలిటిక్స్ చేశారు. ఈ పోరాటం ఏ ఒక్క అసలైన అక్వా రైతునూ కదిలించలేకపోయింది. ఇప్పుడు అదే తరహా మైండ్ గేమ్ పొగాకు రైతుల విషయంలోనూ పునరావృతమవుతోంది. అసలైన రైతులతో కనెక్ట్ కాకుండా, కేవలం కెమెరాల ముందూ, ముందస్తుగా సిద్ధం చేసిన స్క్రిప్ట్‌ల చుట్టూ రాజకీయాలు నడపడం వల్ల ప్రతిపక్షంగా సాధించే ప్రయోజనమేమీ లేకుండా పోతోంది. ఈ శైలి వెనుక జగన్ ఎదుర్కొంటున్న ఓ రకమైన ఆత్మన్యూనతా భావం ఉంది. తాను బయటకు వెళ్తే జనాలు రారేమో, భద్రత లేదా ఆదరణ విషయంలో వ్యతిరేక సంకేతాలు వెళ్తాయేమో అనే ముందస్తు భయంతోనే ఆయన కృత్రిమ వాతావరణాన్ని, సొంత పార్టీ క్యాడర్‌తో సభలను ఏర్పాటు చేసుకుని రాజకీయం మమేకం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ప్రజాకర్షణ ఉన్న నాయకుడిగా పేరొందిన జగన్.. ఇలా ఆర్టిఫిషియల్ పరిమితులకు పరిమితం కావడం వెనుక సజ్జల రామకృష్ణారెడ్డి వంటి సలహాదారుల బ్రెయిన్ వాష్ ప్రభావం చాలా ఉందనేది సొంత పార్టీ నేతల ఆవేదన. కానీ జగన్ రాజకీయం అంటే డ్రామాలే అని గట్టిగా నమ్ముతున్నారు.

# పంట కాలువలో ముగ్గురు దుర్మరణం

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

రామచంద్రపురం మండలం వెంకటపాలెం గ్రామ సమీపంలోని పంట కాలువలో స్నానానికి దిగిన ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో కనికెళ్ళ రంజిత్ కుమార్(15), బొక్క వీరేంద్ర(18), వేమన పావని(15) మృతి చెందారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతులు కపిలేశ్వరపురం మండలం అంగర, పడమర ఖండ్రిక, తాతపూడి గ్రామాలకు చెందినవారు. వీరు అక్కాచెల్లెళ్ల పిల్లలు కాగా ప్రస్తుతం హైదరాబాద్ లో నివసిస్తున్నారు. రామచంద్రపురం మండలం వెలంపాలెం గ్రామంలోని అమ్మ ఇంటికి నిన్న జరిగిన తాతయ్య సంస్కార కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చారు. ఈరోజు సమీపంలోని వెంకటపాలెం పంట కాలువలో స్నానానికి వెళ్లి ఈ ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు మంత్రి సుభాష్ తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. ఈ ఘటనతో వెలంపాలెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# లేడీ యాంప్తుల్ లో భోజనశాలకు బండి

## రామకృష్ణ మూడు లక్షల విరాళం

మచిలీపట్నం, జులై 25 : కృష్ణాజిల్లాలోని ఏకైక మహిళ ప్రభుత్వ జూనియర్ కళాశాల లేడి యాంప్తుల్ బాలికల జూనియర్ కళాశాలలో భోజనశాల నిర్మాణం నిమిత్తం కృష్ణా జిల్లా డీ.సీ.ఎం.ఎస్ చైర్మన్ మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ డి సి ఎం ఎస్ నిధుల నుండి కొంత స్వంత నిధులు నుండి కొంత మొత్తం 3 లక్షల రూపాయలు లేడియాంప్తుల్ కళాశాల లో భోజన శాల నిర్మాణానికి మంజూరు చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, అధికారులు శంకుస్థాపన చేశారు. ఎంతో కాలంగా భోజనశాల లేక ఎండలోనే భోజనాలు వండుతూ మహిళలు విద్యార్థినిలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గతంలో జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు కొనకళ్ళ బుల్లయ్య సూచన మేరకు స్పందించిన బండి రామకృష్ణ తక్షణమే నిధులను కేటాయించి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సాధ్యమైనంత త్వరగా బిల్డింగ్ నిర్మాణం పూర్తి చేసి విద్యార్థినిలు అందిస్తామని బండి రామకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ లేడీ యాంప్తుల్ కళాశాల జిల్లాలో అగ్రస్థానంలో ఉందని విద్యా ప్రమాణాలు ఉన్నతంగా పెరిగాయని అదునపు తరగతి గదుల అవసరం ఎంతైనా ఉందని అందుకు ప్రభుత్వం నుండి ఎంపీ ఫండ్స్ నుంచి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ కొనకల్ల బుల్లయ్య జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ జనసేన పార్టీ నాయకులు కొట్టే వెంకట్రావు, గడ్డం రాజు, శివయ్య, పినిశెట్టి వేణు కొండ మేస్త్రి,చంటి, చిరంజీవి, రమేషు, గంపల కృష్ణ గంపల గంగాభవాని ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి సరళ కుమారి కళాశాల ప్రిన్సిపాల్ పి.లక్ష్మి ఎన్.ఎస్.ఎస్. అధికారి లంకిశెట్టి హరనాధ్ బాబు తదితరులు పాల్గొన్నారు

# వచ్చే ఏడాదికి గిరిజన ప్రాంత పాఠశాలలు అన్నింటికీ సొంత భవనాలు

## -ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశాలలకు 1.10లక్షల మంది విద్యార్థులు

## -రంపచోడవరం మెగా పేరెంట్-టీచర్ మీట్ లో విద్య శాఖ మంత్రి నారా లోకేష్



**రంపచోడవరం:** వచ్చే ఏడాది లోగా గిరిజన ప్రాంతాల్లో భవనాలు లేని ప్రభుత్వ స్కూళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేస్తాం, పాడైన బిల్డింగులను బాగు చేస్తామని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రంపచోడవరం గవర్నమెంట్ హైస్కూలులో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మనందరి రెండేళ్ల కృషి ఫలించింది. సుమారు 1.10లక్షల మంది విద్యార్థులు ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ స్కూళ్లలో చేరారు. దీనికి కారణం ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులే. పిల్లల మంచిమార్కులే మనకు పబ్లిసిటీ. ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల ముందు నో అడ్మిషన్ బోర్డులు చూస్తున్నాం. నేను నా నియోజకవర్గం మంగళగిరిలో పర్యటిస్తునప్పుడు ఒక తల్లి నా దగ్గరకి వచ్చింది. అన్నా నా బిడ్డకి స్కూల్ లో సీట్ కావాలి అని అడిగింది. ఆ సీట్ ప్రభుత్వ పాఠశాలలో కావాలి అని అడిగింది ఆ తల్లి. నేను ఒక్క నిమిషం షాక్ అయ్యా. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో నిడమర్రు స్కూలును పైలెట్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేశాను. అది సక్సెస్ అయితే నియోజకవర్గానికి ఒక స్కూల్ కట్టాలి అనేది లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం డిమాండ్ పెరిగింది. ఉపాధ్యాయుల కఠోరశ్రమతో ప్రభుత్వ స్కూళ్లకు పూర్వవైభవం వస్తోంది. తల్లిదండ్రుల కలల సాకార వేదిక మెగా పిటిఎంమన ఇంట్లో కొడుకు అయినా... కూతురు అయినా... మొదటిసారి పాఠశాలకు వెళ్లే రోజు ప్రతి తల్లిదండ్రి కళ్లలో ఆనందం ఉంటుంది... అదే సమయంలో ఒక చిన్న ఆందోళన కూడా ఉంటుంది. నా బిడ్డ బాగా చదువుకోవాలి... మంచి మనిషిగా ఎదగాలి... జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలనే ఆశ ప్రతి తల్లిదండ్రి గుండెల్లో ఉంటుంది. ఆ ఆశను నమ్మకంగా... ఆ కలను నిజంగా మార్చే వేదికే మన మెగా పీటీఎం. ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది తల్లిదండ్రులు పాఠశాలలకు రావడం చూస్తుంటే... ఇది ఒక ప్రభుత్వ కార్యక్రమంలా అనిపించడం లేదు... ఒక కుటుంబ వేడుకలా ఉంది. నేను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోజు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి ఒక హామీ ఇచ్చాను. ప్రభుత్వ పాఠశాలలకు మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తానని మాట ఇచ్చాను. ఈరోజు ఆ హామీని నిలబెట్టుకునే ప్రయాణంలో మొదటి అడుగు పడింది. ఈ ప్రయాణంలో నాతో పాటు నడిచిన ప్రతి ఉపాధ్యాయుడికి... ప్రతి తల్లిదండ్రికి... ప్రతి విద్యార్థికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.

# విద్యార్థుల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## - డాక్టర్ కందుల నాగరాజు



**విశాఖపట్నం :** విద్యార్థుల అభ్యున్నతికి తల్లిదండ్రులు అలాగే అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్, దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు డాక్టర్ కందుల నాగరాజు పేర్కొన్నారు. విశాఖలో రైల్వే స్కూల్లో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాఎన్.సి.సి.క్యాడెట్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత భవిష్యత్ కి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కీలకం కనుకనే రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసిందని తెలిపారు. విద్యార్థులకు తల్లి దండ్రులే తొలిగురువులన్నారు. వారి బంగారు భవిష్యత్తుకు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. సమాజంలో ఎవరు ఏ వృత్తి చేపట్టినా వారిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని తెలిపారు. ఇటువంటి సమావేశం ద్వారానే పేరంట్స్, టీచర్ల ఇరువురి మధ్య స్నేహ, ఆత్మీయ బంధం ఏర్పడుతుందన్నారు. తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యమని చెప్పారు. విద్యార్థులు యుక్త వయస్సులో దారితప్పకుండా మంచి అలవాట్లను పాటిస్తూ బాగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు పునాది నుంచే సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. విద్యార్థులనుతీర్చిదిద్దబడడానికి ఉపాధ్యాయుల స్ఫూర్తి ఎంత కీలకమో తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ప్రధానమన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రపంచ దేశాల్లోని మెరుగైన విద్యా విధానాలను పరిశీలించి, రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా ప్రభుత్వ స్కూల్స్ ని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులకు ఒత్తిడిలేని విద్యను అందిస్తూ, వారిలోని ప్రతిభను గుర్తిస్తే వారు ఉన్నంతంగా అభివృద్ధి చెందుతారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను షోకేస్ లో బొమ్మలుగా చూడకుండా వారికీ సమాజం పట్ల అవగాహన కలిగేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సమర్థవంతమైన నాయకత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోరైల్వే స్కూల్ హెడ్మాస్టర్వై. మీనాక్షి,కె. సాయి విమల, కుమారి, ఆర్. ప్రసన్న కుమార్, జె. ఏ. ఎన్ రాజా, ఇ. ఎం. సుశీల,ఏ. మణిపి. సుధ,జయ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 51 శాతం, కృష్ణా డెల్టాలో 49 శాతం వర్షపాత లోటు

విజయవాడ, : ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ సహా భారత్‌లోని పలు రాష్ట్రాల్లో లోటు వర్షపాతం నమోదవుతోంది. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం నీటి లభ్యతపై ఫోకస్ చేసింది. వర్షాభావం వల్ల కృష్ణా డెల్టాలో సాగునీటి కొరత ఉందని, తాగునీటికే తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని ఈఎన్సీ కే. నరసింహమూర్తి తెలిపారు. ఎల్‌నినో ప్రభావం వల్ల కృష్ణా పరివాహక ప్రాంతంలో వర్షపాతం గణనీయంగా తగ్గిందని, రాష్ట్రంలో 51 శాతం, కృష్ణా డెల్టాలో 49 శాతం వర్షపాత లోటు నమోదైందని తెలిపారు. విజయవాడ ఇరిగేషన్ కాంపౌండ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇరిగేషన్ ఈఎన్సీ కే. నరసింహమూర్తి రాష్ట్రంలో కృష్ణా డెల్టా పరిధిలోని నీటి లభ్యతపై కీలక విషయాలు వెల్లడించారు. ఎగువన ఉన్న ప్రాజెక్టులలో డెడ్ స్టోరేజ్ (కుషన్ నీరు) నింపాల్సి రావడం వల్ల శ్రీశైలానికి వచ్చే ఇన్ఫ్లో తగ్గిపోయిందని తెలిపారు. ప్రస్తుతం గోదావరిలో ప్రవాహాలు తగ్గడం వల్ల పట్టిసీమ పంపింగ్‌పై ప్రభావం పడిందని, అన్ని పంపులను ఒకేసారి నడపడం సాధ్యం కావడం లేదని, సీలేరు నీటి లభ్యత కూడా తగ్గిందని ఈఎన్సీ స్పష్టం చేశారు. ఈ అసాధారణ పరిస్థితుల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం తాగునీటికే తొలి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాలకు చెందిన సుమారు 60 లక్షల మంది ప్రజల తాగునీటి అవసరాల కోసం పులిచింతలలోని నీటిని భద్రపరిచామని, 2027 జూన్ వరకు తాగునీటి ఎద్దడి రాకుండా నీటి నిర్వహణ ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో కృష్ణా డెల్టా పరిధిలో సాగునీటికి తగినంత నీటి లభ్యత లేదని, అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారని ఈఎన్సీ నరసింహమూర్తి పేర్కొన్నారు. సాగునీటి కొరత ఉన్నందున ఆర్ఎంసీ (ఖీఓఅ) నుంచి అనధికారికంగా నీటిని తోడవద్దని, మోటార్ల వినియోగాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నీటి కొరత వల్ల ఆర్ఎంసీ పరిధిలో ప్రస్తుతం వరి సాగు చేయవద్దని, పంట మధ్యలో ఎండిపోయి నష్టపోయే ప్రమాదం ఉందని రైతులను హెచ్చరించారు. వరికి బదులుగా తక్కువ నీరు అవసరమయ్యే ఆరుతడి పంటలను సాగు చేయాలని కీలక సూచనలు చేశారు. తాగునీటి అవసరాలు తీరిన తర్వాతే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇస్తామని, భవిష్యత్తులో వర్షాలు పడి నీటి లభ్యత పెరిగితే వ్యవసాయ శాఖతో చర్చించి సాగుపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. తీవ్రమైన వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు విజ్ఞతతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు

# ఆందోళన కల్గిస్తున్న కరోనా కేసు

**విజయవాడ 25:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా నిశ్శబ్దంగా కోవిడ్-19(అనీలతిట) కేసులు వెలుగుచూస్తుండటం ప్రజల్లో మళ్లీ ఆందోళన కలిగిస్తోంది. జూన్ 26న కడప జిల్లాలో ఈ ఏడాది మొదటి కరోనా కేసు నమోదు కాగా, జూలై మూడవ వారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం కేసుల సంఖ్య 34కు పెరిగింది. కొత్తగా ఏలూరు, గుంటూరులతో పాటు ఉమ్మడి గోదావరి, బాపట్ల, విశాఖపట్నం, ఎన్టీఆర్(ఔఖీ) జిల్లాలలో కూడా పాజిటివ్ కేసులు వెలుగుచూశాయి. అయితే ఈ తాజా కేసుల నమోదుపై ఏపీ ఆరోగ్య శాఖ కమిషనర్ జి. వీరపాండియన్ స్పందిస్తూ.. ఇవి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితమైన "క్లస్టర్ అవుట్‌బ్రేక్" (సమూహ వ్యాప్తి) కాదని, వివిధ జిల్లాల్లో విడివిడిగా నమోదవుతున్న సాధారణ వైరల్ ఇన్ఫెక్షన్లని స్పష్టం చేశారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, కానీ అప్రమత్తత అవసరమని సూచించారు. ప్రస్తుతం ఏపీలో వ్యాప్తి చెందుతున్న కరోనా స్ట్రెయిన్స్ అన్నీ గతంలో వచ్చిన ఓమిక్రాన్ రూపాంతరాలేనని నేషనల్ ఐఎంఏ కోవిడ్ టాస్క్ ఫోర్స్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం ఒరిజినల్ వేరియంట్ నుండి రూపాంతరం చెందిన ఒమిక్రాన్ ఆర్ఎఫ్. 5, ఎన్ బీ. 1. 8. 1, మరియు 'సికాడా ' (బీఏ. 3. 2) వంటి సబ్-వేరియంట్లు చలామణిలో ఉన్నట్లు వైద్య వర్గాలు భావిస్తున్నాయి. ఇవి చాలా వేగంగా ఒకరి నుంచి ఒకరికి వ్యాపించే సామర్థ్యం కలిగి ఉన్నప్పటికీ.. అంత ప్రాణాంతకమైనవి కావని శాస్త్రవేత్తలు చెబుతున్నారుఅయినప్పటికీ, అసలు ఏ వేరియంట్ వల్ల ఈ కేసులు పెరుగుతున్నాయో అధికారికంగా గుర్తించేందుకు ఏపీ ప్రభుత్వం రోగుల నమూనాలను సేకరించి జీనోమ్



సీక్వెన్సింగ్ కొరకు పుణెలోని 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ' (ఔఎం) కి పంపించింది. రాష్ట్రంలో ఇప్పటివరకు కరోనా సోకిన వారిలో నలుగురు రోగులు మరణించడం కొంత ఆందోళన కలిగించినప్పటికీ, వైద్య శాఖ దీనిపై స్పష్టతనిచ్చింది. మరణించిన నలుగురు రోగులకూ (కడపకు చెందిన ముగ్గురు, కాకినాడకు చెందిన ఒకరు) ఇప్పటికే తీవ్రమైన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నట్లు నిర్ధారించారు. బీపీ, షుగర్, కిడ్నీ వ్యాధులు మరియు గుండె జబ్బులు ఉన్నవారికే వైరస్ ప్రభావం తీవ్రంగా మారుతోందని ఐఎంఏ నిపుణుడు రాజీవ్ జయదేవన్ హెచ్చరించారు. బాధితుల్లో ఎక్కువమంది హోం ఐసోలేషన్ లోనే కోలుకుంటుండగా, కొద్దిమంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. సాధారణ జ్వరం, గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ లేదా అలసట వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని, ముఖ్యంగా గుండె జబ్బులు ఉన్నవారు రద్దీ ప్రదేశాలలో మాస్కులు ధరించడం ఉత్తమమని నిపుణులు అడ్వైజరీ జారీ చేశారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ

## -ఏర్పాట్లపై మంత్రుల బృందం సమీక్ష

విజయనగరం,: విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రానికి రానున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రుల బృందం ఆదేశించింది. మంత్రి నారా లోకేశ్ అధ్యక్షతన ఉండవల్లిలో ఈ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంత్రుల సంఘం ఉండవల్లిలోని నివాసంలో అధికారులతో సమీక్షించింది. ఈ సందర్భంగా, విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమం కోసం తీసుకుంటున్న చర్యలను అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బహిరంగ సభా ప్రాంగణం, వేదిక నిర్మాణం, భద్రతాపరమైన అంశాలు, గ్యాలరీలు, గ్రీన్ రూమ్స్, జన సమీకరణ, పార్కింగ్, రవాణా, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి ఏర్పాట్లపై వారు మంత్రులకు తెలిపారు. అధికారుల వివరణ అనంతరం మంత్రుల సంఘం పలు కీలక సూచనలు చేసింది. ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందులో భాగంగా, పెద్ద సంఖ్యలో విద్యార్థినులతో థింసా నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయను




న్నారు. అలాగే, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అరకు కాఫీ విశిష్టతను తెలిపేలా ప్రత్యేకంగా ఒక స్టాల్‌ను కూడా ఏర్పాటు చేయాలని చర్చించారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి, అల్లూరి సీతారామరాజు విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని మంత్రుల సంఘం అధికారులకు స్పష్టం చేసింది. ఈ సమావేశంలో మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, సత్యకుమార్ యాదవ్, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు ప్రధాని పర్యటన నోడల్ అధికారి ఎంటీ కృష్ణబాబు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో వానలు..వానలు



**విజయవాడ 25 :** తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ రెయిన్ అలర్ట్ జారీ చేసింది. గత కొద్ది రోజులుగా ఏపీ, తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయి. మొన్నటివరకు ఎండలతో ప్రజలు అల్లాడిపోగా.. కొద్దిరోజులుగా కురుస్తున్న వానలతో ఊరట చెందుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కూడా పడుతున్నాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల తొలకరి పలకరించినా, నైరుతి రుతుపవనాలు విస్తరించినా ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు అనుకున్నంతగా కురవలేదు. గతంలో పోలిస్తే లోటు వర్షపాతం భారీగా నమోదైంది. పలు జిల్లాల్లో ఎల్‌నినో ప్రభావం మరింతగా ఉంటుందని వాతావరణశాఖ ఇప్పటికే ప్రకటించింది. నేటి వెదర్ రిపోర్ట్ విషయానికొస్తే.. తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాలకు వాతావరణశాఖ అధికారులు వర్షసూచన జారీ చేశారు. ఆ వివరాలేంటో ఇప్పుడు చూద్దాం. జులై 24వ తేదీన ఏపీలోని పలు జిల్లాలకు అమరావతి వాతావరణ కేంద్రం వర్షసూచన జారీ చేసింది. చిత్తూరు, కాకినాడ, పోలవరం, ఎన్టీఆర్, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అక్కడక్కడ పిడుగులు పడతాయని హెచ్చరించింది. ఇక విశాఖపట్నం, పల్నాడు, బాపట్ల, మర్కాపురం, నంద్యాల, ప్రకాశం, అనకాపల్లి జిల్లాల్లో తేలికపాటి వర్షాలకు ఛాన్స్ ఉందని తెలిపింది. కొన్నిచోట్ల పిడుగులు పడే అవకాశముందని, వర్షం పడే సమయంలో సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించింది. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో చెట్ల కింద, ఎత్తైన ప్రదేశాల్లో ఉండవద్దని తెలిపింది. రైతులు, కూలీలు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇక వర్షాలు పడే సమయంలో భారీగా ఈదురుగాలులు వీస్తాయని, విద్యుత్ స్తంభాలు, చెట్ల కింద ఉండవద్దని సూచనలు చేసింది. వానలు పడేటప్పుడు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఇక జైసల్మేర్, కోట, గుణ, దామోహ్, డాల్టన్‌గంజ్, కాంటాయ్ మీదుగా ఆగ్నేయ దిశగా రుతుపవన ద్రోణి కొనసాగుతోంది. సముద్ర మట్టానికి 3.1 కి.మీ. ఎత్తువరకు విస్తరించి ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణశాఖ పేర్కొంది. దీని ప్రభావంతో తెలంగాణలో రాబోయే రెండ్రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయని తెలిపింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో వానలు కురుస్తాయని హెచ్చరించింది. ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని స్పష్టం చేసింది. జులై 26 తర్వాత రాష్ట్రంతో వర్షాల తీవ్రత పెరుగుతుందని హెచ్చరించింది. రాష్ట్రంలో లోటు వర్షపాతం కొనసాగుతోందని, గతంతో పోలిస్తే 25 శాతం తక్కవగా ఉందని పేర్కొంది. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధికంగా లోటు వర్షపాతం 60 శాతంగా ఉంది.

# క్వాంటం హబ్‌గా అమరావతిని తీర్చిదిద్దడంపై కీలక చర్చలు



విజయవాడ, జూలై25 :ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని క్వాంటం కంప్యూటింగ్ రంగంలో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా, ముఖ్యమంత్రి చంద్రబాబుతో అంతర్జాతీయ ఫుల్ స్టాక్ క్వాంటం కంప్యూటింగ్ సంస్థ 'క్వాంటినమ్' సీఈఓ రాజీవ్ హజ్రా, ఇతర ప్రతినిధులు సచివాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. క్వాంటం పరిశోధనలకు, ఆవిష్కరణలకు అమరావతి అత్యుత్తమ ప్రదేశమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్ టెక్నాలజీలను అందిపుచ్చుకోవడంలో భాగంగా అమరావతిలో 'క్వాంటం వ్యాలీ'ని ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి అమరావతి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం కార్యకలాపాలు ప్రారంభిస్తుందని, ఇప్పటికే రాష్ట్రంలో క్వాంటం టెస్టింగ్ ఫెసిలిటీలు పనిచేస్తున్నాయని వెల్లడించారు. గతంలో ఐటీని ప్రోత్సహించామని, ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీలతో సమస్యలకు వేగంగా పరిష్కారాలు అందించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. జాతీయ క్వాంటం మిషన్‌కు అనుగుణంగా, ప్రపంచస్థాయి ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు ఏపీతో వ్యూహాత్మక భాగస్వామ్యంపై క్వాంటినమ్ సంస్థ తీవ్ర ఆసక్తి వ్యక్తం చేసింది. క్వాంటం నైపుణ్యాభివృద్ధి, ఏఐ ఆధారిత క్వాంటం అప్లికేషన్లు, అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ రీసెర్చ్, స్టార్టప్ ఇంక్యుబేషన్ వంటి రంగాల్లో కలిసి పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఏపీలో క్వాంటం కంప్యూటర్ పరికరాల తయారీ నుంచి అల్గారిథమ్‌ల అభివృద్ధి వరకు పూర్తిస్థాయిలో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని క్వాంటినమ్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో క్వాంటినమ్ సంస్థ ఉపాధ్యక్షుడు సీతారామకృష్ణ, అమరావతి క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# టూ టైర్ సిటీస్ లో విల్లా కల్చర్

**కాకినాడ,** : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా స్థిరాస్తి మార్కెట్ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా స్థిరమైన వృద్ధి రేటుతో దూసుకుపోతోంది. ముఖ్యంగా రాజమండ్రి రూరల్ పరిసర ప్రాంతాలతో పాటు కాకినాడ అచ్యుతాపురం ఎకనామిక్ జోన్ వైపు వెళ్లే ప్రధాన రహదారుల వెంబడి రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. పారిశ్రామిక విస్తరణ, మౌలిక వసతుల కల్పన వేగవంతం కావడంతో ఈ కారిడార్‌లోని ల్యాండ్ మార్కెట్ వైపు మదుపరులు భారీగా ఆకర్షితులవుతున్నట్లు ఈ వారం పత్రికల బిజినెస్ పేజీలు ప్రత్యేక విశ్లేషణాత్మక కథనాలను ప్రచురించాయి. ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ఇంతలా పుంజుకోవడానికి ప్రధాన బలం గోదావరి జిల్లాల్లోని సంపన్న వర్గాల నుంచి వస్తున్న పెట్టుబడులేనని మార్కెట్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. జిల్లాలో అత్యంత లాభదాయకంగా సాగుతున్న ఆక్వా రంగానికి చెందిన ప్రముఖులు, స్థానిక పారిశ్రామికవేత్తలు తమకు వస్తున్న లాభాలను సురక్షితమైన ఇన్వెస్ట్‌మెంట్ మార్గంగా భావించి భూములపై పెడుతున్నారు.

# టీడీపీలోకి వాసిరెడ్డి...

విజయవాడ : వైసీపీ నుంచి బయటకు వచ్చిన మహిళా నాయకురాలు.. వాసిరెడ్డి పద్మకు పొలిటికల్‌గా లైన్ క్లియర్ అయినట్టు తెలుస్తోంది. తాజాగా మంత్రి నారా లోకేష్‌తో ఆమె భేటీ అయ్యారు. దీంతో త్వరలోనే ఆమె టీడీపీ కండువా కప్పుకొనే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రతి విషయంలోనూ దూకుడుగా ఉండే వాసిరెడ్డి పద్మ దాదాపు 20 ఏళ్లకుపైగానే రాజకీయాల్లో కొనసాగుతున్నారు. వైసీపీ అధికార ప్రతినిధిగా.. ఆ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా వ్యవహరించారు. గత ఎన్నికల్లో ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ఓ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావించినా.. జగన్ ఆమెకు అవకాశం ఇవ్వలేదు. దీంతో అప్పటి ఎన్నికలకు దూరంగా ఉన్నారు. ఎన్నికల అనంతరం.. వైసీపీ నుంచి బయటకు వచ్చిన పద్మ.. సంచలన వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. జగన్ కారణంగానే అందరూ ఓడిపోయారని అన్నారు. పార్టీని నడిపించడం.. నాయకులను సమన్వయం చేయడం కూడా రాదని పద్మ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే వైసీపీ నుంచి బయటకు వచ్చిన ఆమె.. అప్పటి నుంచి ఏ పార్టీలోనూ చేరకుండా మౌనంగా ఉన్నారు. సుమారు ఏడాదిన్నరగా మౌనంగా ఉన్న పద్మ.. తాజాగా టీడీపీలో చేరనున్నట్టు తెలుస్తోంది.

# నాగార్జున సరసన మరోసారి టబు





అక్కినేని నాగార్జున కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోనున్న 100వ చిత్రంలో సీనియర్ నటి టబు నటిస్తున్నారంటూ వస్తున్న వార్తలకు స్వయంగా ఆమే తెరదించారు. ఈ సినిమాలో తాను నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. తన సోషల్ మీడియా ఖాతాలో మూవీ క్లాప్‌బోర్డు ఫొటోను షేర్ చేసి, ఊహాగానాలకు ముగింపు పలికారు. చిత్ర యూనిట్ అత్యంత గోప్యంగా చిత్రీకరణ జరుపుతుండగా, టబు పోస్ట్‌తో ఈ విషయం తొలిసారిగా బయటకు వచ్చింది. టబు పోస్ట్‌పై దర్శకుడు రా. కార్తీక్ స్పందిస్తూ, "మేడమ్, మీతో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది" అని కామెంట్ చేశారు. 'కింగ్ 100' అనే వర్కింగ్ టైటిల్‌తో గతేడాది అక్టోబరులోనే ఈ సినిమా ప్రారంభమైంది. ప్రస్తుతం షూటింగ్ వేగంగా జరుగుతోంది. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నాగార్జున సరికొత్త లుక్‌లో కనిపించను న్నారని తెలుస్తోంది. దాదాపు 28 ఏళ్ల క్రితం 'నిన్నేపెళ్లాడతా' సినిమాతో నాగార్జున, టబుజంట టాలీవుడ్‌లో హిట్ పెయిర్‌గా నిలిచింది.

ఆ తర్వాత 'ఆవిడా మా ఆవిడే'లోనూ కలిసి నటించారు. ఇంత సుదీర్ఘ విరామం తర్వాత ఈ జోడీ మళ్లీ తెరపై కనిపించనుం డటంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. అయితే, ఈ చిత్రంలో టబు నాగార్జునకు జోడీగా నటిస్తున్నారా లేక మరేదైనా కీలక పాత్ర పోషిస్తున్నా రా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ సినిమాలో ముగ్గురు కథానాయికలు ఉంటారనే ప్రచారం కూడా జరుగుతోంది.

# పిల్లల్ని కనడానికి.. పెళ్లికి ఏం సంబంధం



గ్లామర్ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్న నటి నిత్యామీనన్. నటనలో జీవించడమే తప్ప, కృత్రిమమైన హొయలు పోవడం ఆమెకు అస్సలు తెలియదు. అందుకే ఆమె చేసే సినిమాలుఎంత డిఫరెంట్‌గా ఉంటాయో, ఆమె ఇచ్చే స్టేట్‌మెంట్స్ కూడా అంతే పవర్‌ఫుల్‌గా ఉంటాయి. తాజాగా పెళ్లి, పిల్లల విషయంలో నిత్యా చేసిన కొన్ని కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఒక రేంజ్‌లో వైరల్ అవుతున్నాయి. సాంప్రదాయాలకు, సామాజిక కట్టుబాట్లకు భిన్నంగా ఆమె వ్యక్తపరిచిన అభిప్రాయాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. చైల్డ్ ఆర్టిస్ట్‌గానే వెండితెరకు పరిచయమై, తెలుగులోకి రాకముందే దాదాపు ఎనిమిది సినిమాల్లో నటించి మెప్పించింది ఈ మలయాళ ముద్దుగుమ్మ. అలామొదలైంది సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి, మొదటి చిత్రంతోనే కుర్రకారు గుండెల్లో గంటలు కొట్టేసింది. కెరీర్ ఆరంభం నుంచి గ్లామర్ పాత్రల కంటే, నటనకు ప్రాధాన్యం ఉన్న క్యారెక్టర్ ఓరియెంటెడ్ రోల్స్‌నే ఎంచుకుంటూ స్లో అండ్ స్టడీగా దూసుకుపోతోంది. ఆమె స్క్రీన్ మీద ఉంటే ఆ కళే వేరు. అయితే తాజాగా ఒక ఇంటర్వ్యూలో నిత్యా మాట్లాడిన మాటలు వింటే.. ఆమె ఎంత బోల్డ్ అండ్ క్లారిటీ ఉన్న పర్సనో అర్థమవుతుంది. సినిమాలు తగ్గిన టైంలో సాధారణంగా హీరోయిన్లకు పెళ్లి ఎప్పుడు అనే ప్రశ్న ఎదురైతే ఏదో ఒక సమాధానం చెప్పి దాటవేస్తుంటారు. కానీ నిత్యా మాత్రం ఈ విషయాన్ని చాలా లోతుగా విశ్లేషించింది. పిల్లల్ని కనడానికి పెళ్లితో సంబంధం లేదని ఆమె అభిప్రాయ పడటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పిల్లలు కావాలనుకోవడం అనేది పూర్తిగా ఒక వ్యక్తిగత నిర్ణయమని, దానికి వివాహం ఒక్కటే మార్గం కాదని ఆమె కుండబద్దలు కొట్టారు.

# 'ఖల్‌నాయక్ రిటర్న్స్'లో తమన్నా..!



సంజయ్‌దత్ నటించిన కల్ట్‌క్లాసిక్ 'ఖల్ నాయక్' చిత్రానికి ఇటీవలే సీక్వెల్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. 'ఖల్ నాయక్ రిటర్న్స్' పేరుతో ఇది తెరకెక్కనుంది. 'ఖల్ నాయక్'లోని 'చోళీ కే పీచే క్యా హై' పాట అప్పట్లో అత్యంత ప్రజాదరణ పొందింది. మాధురీ దీక్షిత్ నృత్యాలు యువతరాన్ని ఆకట్టుకున్నాయి. అదే సమయంలో ద్వందార్థాలతో కూడిన పాట ఇదనే విమర్శలు కూడా వచ్చాయి. ఇదిలావుండగా..తాజా సీక్వెల్‌లో ఈ పాటను రీమిక్స్ చేయబోతున్నారట. ఇందులో తమన్నా నర్తించనుందని ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే తమన్నా పలు చిత్రాల్లో ఐటెంసాంగ్స్ చేసిన విషయం తెలిసిందే. రెండేళ్లక్రితం 'స్త్రీ-2' చిత్రంలో తమన్నా చేసిన 'ఆజ్ కి రాత్' ప్రత్యేక గీతం విశేష ఆదరణ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో 'ఖల్ నాయక్ రిటర్న్స్'లో ఆమె పేరునే పరిశీలిస్తున్నారని బాలీవుడ్ టాక్.

# పెళ్లిపై శ్రీముఖి షాకింగ్ కామెంట్స్!



శ్రీముఖి.. తెలుగు బుల్లితెరపై తనదైన శైలితో ప్రేక్షకులను అలరిస్తూ ఫుల్ క్రేజ్ సొంతం చేసుకుంది. కెరీర్‌ను చిన్న వయసులోనే ప్రారంభించి, అతి తక్కువ కాలంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే యాంకర్లలో ఒకరిగా ఎదిగింది. తన అద్భుతమైన వాక్చాతుర్యం, గలగలా మాట్లాడే తత్వం.. స్టేజ్ మీద ఆమె చూపించే ఎనర్జీ ప్రేక్షకులను కట్టిపడేస్తాయి. 'అదుర్స్' వంటి షోలతో ప్రయాణం మొదలుపెట్టినప్పటికీ.. మల్లెమాల ప్రొడక్షన్స్ లో వచ్చిన 'పటాస్' షో ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది. ఆమెకు 'రాములమ్మ' అనే పేరు కూడా ఈ షో ద్వారానే పాపులర్ అయింది. దీంతో ఆమెకు వరుసగా టాప్ ఛానల్స్‌లో అవకాశాలు రావడం మొదలైంది. స్టార్ మా, ఈటీవీ, జీ తెలుగు వంటి ప్రముఖ ఛానల్స్‌లో ప్రైమ్ టైమ్ షోలకి ఆమె ఫస్ట్ ఛాయిస్‌గా మారారు. 'ఆదివారం విత్ స్టార్ మా పరివారం', 'సా రి గ మ ప', 'స్టార్ట్ మ్యూజిక్' వంటి షోల ద్వారా ఆమె తన యాంకరింగ్ రేంజ్‌ను మరింత విస్తరించారు. టెలివిజన్‌తో పాటు వెండితెరపై కూడా తన ప్రయాణాన్ని కొనసాగించారు. ఈ షోలో ఆమె చూపించిన పట్టుదల, టాస్కులలో పోరాటం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. టైటిల్ గెలవకపోయినా రన్నరప్‌గా నిలిచి, కోట్లాది అభిమానులను సంపాదించారు. ఈ షో తర్వాత ఆమెకు వచ్చిన క్రేజ్ రెట్టింపు అయ్యి, పెద్ద షోల హోస్టింగ్ అవకాశాలు వరుసగా దక్కాయి. ఇక ఇప్పుడు టెలివిజన్, సినిమాల తర్వాత కొత్తగా వ్యాపార రంగంలోకి కూడా ఎంట్రీ ఇచ్చింది. కాగా 33 ఏళ్లు వచ్చినప్పటికీ ఇంకా పెళ్లి చేసుకొని ఈ భామ మధ్య మధ్యలో సినిమాల్లో కూడా నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' సినిమాలో శ్రీముఖి కీలక పాత్రలో నటించింది. ఈ చిత్రం జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా విడుదల సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో శ్రీముఖి తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకుంది.

# బిజీగా ప్రియాంక అరుళ్




టాలీవుడ్‌లో విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రం..

ప్రియాంక అరుళ్ మోహన్ ఎంట్రీతో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇప్పటికే ప్రియాంక పై విడుదలైన సాంగ్స్, కొన్ని విజువల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ మంచి బజ్ క్రియేట్ చేశాయి. తన గ్లామరస్ ప్రెజెన్స్‌తో పాటు, పవన్ కళ్యాణ్‌తో ఉన్న స్క్రీన్ కెమిస్ట్రీక్రి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఆమె ఇప్పుడు సినిమా ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్రియాంక తాజాగా ఓజి ప్రమోషన్స్ కోసం బయటికొచ్చి ప్రింట్ మీడియా, వెబ్ మీడియా లకు ఇంటర్వ్యూలు ఇస్తూ చిత్రంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

# నేను చేసే సినిమాల్లో కథే హీరో: సమంత




ఇకపై ఎలాంటి చిత్రాలలో నటించాలనేది.. కథతో పాటు అందులోని పాత్రే నిర్ణయిస్తుందంటోంది కథానాయిక సమంత. ఇటీవల జరిగిన ఓ మ్యాగజైన్ కవర్ షూటింగ్ సమయంలో ఎదురైన ప్రశ్నలకుగానూ సమంత తన పాత్రల ఎంపిక గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "నేను చేసే సినిమాల్లో కథే హీరో అవుతుంది. కథ.. నిర్మాత, నటీనటుల కంటే గొప్పది. సమాజంలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం ఉండాలని కోరుకుంటున్నాను. సినిమాలు చూస్తున్న మహిళలు వాటిలోని పాత్రలతో మమేకమవ్వగలగాలి. తమను కూడా గుర్తించారని వారు భావించేలా అవి ఉండాలి. ఇకపై అలాంటి చిత్రాల్లోనే భాగం కావాలను కుంటున్నాను. "నేను చేసే సినిమాల్లో కథే హీరో అవుతుంది. కథ.. నిర్మాత, నటీనటుల కంటే గొప్పది. సమాజంలో మహిళలకు సరైన ప్రాతినిధ్యంఉండాలని కోరుకుంటున్నాను. సినిమాలుచూస్తున్న మహిళలు వాటిలోని పాత్రలతో మమేకమవ్వగలగాలి. కామెడీ, యాక్షన్ తరహాలో నేను వేరు వేరుచిత్రాలలో చేశాను కానీ, రెండు ఒకేసారి చేయలేదు. సాధారణంగా ఒక సినిమాలో నాయిక ప్రధాన పాత్రలో నటించినప్పుడు దానికి ఎప్పుడూ కొంత సామాజిక కోణం జోడించి ఉంటుంది. అది సినిమాను గంభీరంగా చేస్తుంది. మేము సాధారణ భావనలకు దూరంగా ఉండి 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని అత్యంత వినోదాత్మకంగా, కుటుంబం మొత్తం ఆస్వాదించేలా తీర్చిదిద్దాం" అని అంది. సమంత 'మా ఇంటి బంగారం' సినిమా జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సంగీతం, తత్వశాస్త్రం శాశ్వత మానవ సత్యాలు

తత్త్వమసి అనేది యుగయుగాలుగా తరాల్ని స్పృశిస్తూ వచ్చిన శాశ్వత తత్త్వాలు,ఆధ్యాత్మిక కవిత్వం, మరియు ప్రాచీన సత్య భావాల సాంస్కృతిక, తాత్విక అన్వేషణ.స్మిత వల్లూరుపల్లి ఆవిష్కరించిన తత్త్వమసి, గాఢమైన తాత్విక ఆలోచనలను ఆధునిక దృశ్య మరియు సంగీత భాషలో ప్రతిబింబించే ఒక ఆవిష్కరణాత్మక అవి మానవ సత్యాలు.సా మాజిక అన్యాయం, సమానత్వం, తత్వశాస్త్రం, భక్తి, కరుణ, సత్యం, విముక్తి,మరియు ఆత్మ స్వరూపం వంటి అంశాలను ఈ తత్త్వాలు స్పృశిస్తాయి. మతం, కులం, భౌగోళికం, భాష, కాలం అనే పరిమితుల ను దాటి, ఇవి ఈరోజు కూడా లోతైన ప్రాసంగికతను కలిగి ఉన్నాయి.



Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com